# సింహ వాహనంపై శ్రీవారు

**కదిరి, మేజర్ న్యూస్ :**
శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలలో భాగంగా శ్రీవారు సింహ వాహనంపై బుధవారం రాత్రి భక్తులకు దర్శన మిచ్చారు. స్వామి వారికి పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం శ్రీవారు వాహనంపై ఆశీనులయ్యారు. సింహ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసి చేసిన అనంతరం శ్రీవారిని మంటపో త్సవా నికి తీసుకొచ్చారు. స్వామివారిని ఆచార్య రిత్వికులు సింహ వాహనంపై ఉన్న శ్రీవారిని తిరుమాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిం చారు. క్రూరత్వానికి ప్రతిరూపంగా ఉన్న సింహం బ్రహ్మోత్సవాల లో శ్రీవారికి వాహనముగా సమకూర్చడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు వివరించారు. ఉత్సవానికి ఉభయదారు లుగా లక్ష్మీదేవి, నిర్మలమ్మ, వీరయ్య, రుక్మిణమ్మ,నరసయ్య, నిరంజన్, విజయలక్ష్మి వ్యవహరించారు.

మిగతా 4లో



18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 13 మార్చి 2025 | పేజీలు 14

# హద్దులు మీరిన.. ప్లానింగ్ అక్రమాలు!!



అనంత పాలకుల ఒత్తిళ్ల సాకులు చూపి తప్పుకుంటున్న అధికారులు

- నిబంధనలకు పాతరేసి యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు
- యేటా రూ. కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి
- చోద్యం చూస్తున్న ఏసీబీ, నిఘా దర్యాప్తు అధికారులు



అరవింద నగర్ మొదటి క్రాస్ లో అనధికారిక సెల్లార్ తో ఓ మూడు అడుగుల మేర రోడ్డును ఆక్రమించి ప్లానింగ్ అధికారులు అడ్డుకున్న పూర్తి చేసుకున్న నిర్మాణం ఇలా...



నగరపాలక ప్లానింగ్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం ఇలా

03

అడిగేవారు లేరు.. కళ్లెదుటే అవినీతి, అక్రమాలు జరుగుతున్నా ప్రశ్నించి అదుపు చేసేవారు అంతకన్నా లేరు. ఎవరికి వారే యమునాతీరే అన్నట్లుగా ఆ ప్లానింగ్ విభాగాన్ని అక్రమ కాసుల ఆర్థిక వనరుగా మార్చుకున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నా నిఘాతో నిశిత పరిశీలన చేసి తప్పు చేసే వారిని శిక్షించాల్సిన ఆ శాఖ అధికారులు సైతం చోద్యం చూడడంపై విమర్శల దుమారం రేగుతున్నాయి.

**అనంతపురం, మేజర్ న్యూస్**

### జర్నలిస్టులకు నివాస స్థలంతో పాటు
# ఇళ్ళు నిర్మించండి.

**అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ అభ్యర్థన**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అభ్యర్థిం చారు. అసెంబ్లీలో బుధవారం ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో రాజధాని అమరావతి నగరం రాష్ట్రానికి పెద్ద ఆస్థి కాబోతోందని పేర్కొ న్నారు. ఈ నగరం అన్ని ప్రాంతాల వారిది అనే భావనను మరింత బలపరిచేలా జర్నలిస్టలతో పాటు ఎమ్మెల్యేలకు నివాస స్థలాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానైనా హైదరాబాద్ లో కూడా ఎమ్మెల్యేలకు అప్పట్లో నివాస స్థలాలు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. 2014-19లో ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ప్రతిపా దన చేశారన్నారు. విధివిధానాల రూపకల్పనకు అప్పట్లో ప్రత్యేక కమిటీ వేశారన్నారు. రెండు, మూడు సార్లు చంద్రబాబు సమక్షంలో సమావేశమై

మిగతా 3లో

### భూములు కబ్జాలు, దోపిడీలకు
# కేంద్ర బిందువు వైఎస్ఆర్ సీపీ

**శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** గత వైసిపి పాలనలో భూము లు కబ్జాలు, దోపిడీలకు కేంద్రబిందువుగా మారిం దని శింగనమల ఎమ్మె ల్యే బండారు శ్రావణి అన్నారు. బుధవారం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ భూముల విషయంలో జరిగిన సంఘటనలు అంత ఇంత కాదన్నారు. భూ యజమానికి తెలియకుండా భూ మా ర్పులు జరిగాయి. భూములు కబ్జాలు దోపిడీలు గురవడానికి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర బిందువుగా అప్పట్లో తయారైందని బండారు శ్రావణి శ్రీఅన్నారు. ముఖ్యంగా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు

మిగతా 2లో



# జెసి పార్క్‌లో హెూలీ సంబరాలు

### - రంగోలి సంబరాలకు మహిళలకు మాత్రమే అవకాశం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** హెూలీ సంబరాలు జరు పుకుందాం రండి అంటూ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం తన నివాసంలో మాట్లాడు తూ.. పట్టణంలోని జేసీ పార్కులో హెూలీ పండు గ సందర్భంగా శుక్రవారం ఆర్గానిక్ రంగులులతో రంగోలి వేడుకల కి సిద్ధం చేస్తున్న ట్లు ఆయన తెలిపారు. ఈ హెూలీ వేడుకల్లో చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు మహిళలు మాత్రమే ప్రాధా న్యత కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.అలాగే 10 సంలోపు మగ పిల్లలు కూడా పాల్గొనడానికి అవ కాశం కల్పిస్తున్నట్లు

మిగతా 2లో

### మహిళల్ని జైలు పాలు చేసి..
# తల్లి, చెల్లిని కోర్టుకు లాగాడు..

### అలాంటి వ్యక్తికి మహిళల గురించి మాట్లాడే అర్హత లేదు..

**అసెంబ్లీలో జగన్ పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**మహిళలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని విజ్ఞప్తి..**

**10ఎకరాలున్న రైతుకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు 90శాతం రాయితీ ఇవ్వడంపై హర్షం..**



**రామగిరి మేజర్ న్యూస్:** వేతనాల కోసం రోడ్డెక్కి పోరాటం చేస్తున్న మహిళల్ని జైలుకు పంపడమే కాకుండా సొంత తల్లి, చెల్లిని ఆస్తుల కోసం కోర్టుకు లాగిన జగన్ రెడ్డికి మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అసెంబ్లీలో మహిళా సాధికారత అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడారు. ఒక మహిళగా అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రావడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహం ఉందని సునీత అన్నారు. ఈ బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి రూ.4వేల 3వందల కోట్లు కేటాయించడం చూస్తుంటే.. ఇది మహిళా బడ్జెట్ గా చెప్పవచ్చున్నారు. గత ప్రభుత్వం లో ఎక్కడా మహిళలకు ప్రధాన్యమివ్వ లేదని.. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశాడన్నారు. సొంత ఇంట్లో ఉన్న వారితో కూడా 10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా

మిగతా 2లో

## భూములు కబ్జాలు, దోపిడీలకు కేంద్ర బిందువు వైఎస్ఆర్ సీపీ

▸▸ మొదటి పేజీ తరువాయి

సంబంధించిన రైతుల, సాధారణ భూముల విషయంలో భయపెట్టి, బలవంతంగా భూములు లాక్కుని, అటవికముగా ప్రవర్తించారన్నారు. అందుకు ఉదాహరణలు చాలా ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఏకపక్షంగా రీ సర్వే చేసి, భూముల విస్తీర్ణం తగ్గించి, హద్దులు మార్చేశారు. భూహక్కు పత్రాల్లో తప్పులు దొర్లాయి. ఈ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్ లు జరగక, మ్యుటేషను లు నిలిచి పోయి, రైతులు అల్లాడి పోయారు. భూముల సమస్యల పై స్పందించాల్సిన రాష్ట్ర స్థాయి అధికారి పత్తాలేరంటే వైసీపీ ప్రభుత్వ హయం నిర్వాకం ఏమిటో అర్థమవుతుందన్నారు.వైసీపీ ప్రభుత్వములో చేపట్టిన రీ-సర్వేలోని లోపాలు ను పరిష్కరించి, రైతులకు సమస్యలు లేకుండా చేయుటకు కూటమి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తే, కేవలం 15 రోజుల వ్యవధిలోనే 1.69 లక్షల అర్జీలు వచ్చాయంటే గత ప్రభుత్వ రీ సర్వే జరిగిన తీరు గురించి తేటతెల్లమైందని తెలిపారు.ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో మైనార్టీ కుటుంబం ఆత్మహత్య కు పాల్పడిన ఘటన వైసీపీ దౌర్జన్యాలు గురించి రాష్ట్ర, దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం విదితమే. ముఖ్యంగా ఎస్సి నియోజకవర్గ మైన శింగనమల లో కూడా అనేకమంది భూములు దౌర్జన్యంగా లాక్కున్నారు. రైతులకు తెలియకుండా భూముల పాస్ పుస్తకాలు ను కొంతమంది అక్రమ అధికారులతో పొందినారు. ప్రతిరోజూ రెవెన్యూ భూముల కు సంబంధించిన 2019-2024 మధ్య కాలంలో జరిగిన అక్రమాలపై అర్జీలను ప్రజలు ఇవ్వడం నిత్యం జరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో దౌర్జన్యం, భూ కబ్జా, అక్రమాలు చేసి, భూములు లాక్కున్న వారి పై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.

## సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి 55,516 /- విరాళం అందజేత

### కీ॥ శే॥ పాటిల్ ముసలి రెడ్డి, లక్ష్మి నరసమ్మ, సన్స్



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి బుధవారం సంగమేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ పూజారి మహేష్ స్వామి కి గ్రామ పెద్దల సమక్షంలో 55,516/-నగదును వారి కుటుంబ సభ్యులు పాటిల్ విజయభాస్కర్ రెడ్డి, గిరీష్ రెడ్డి, అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగమేశ్వర స్వామి పై ఉన్న అపారమైన నమ్మకంతో ఆలయ అభివృద్ధికి మా వంతు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు, ఇంకా దాతలు ముందుకు రావాలని కోరారు, అనంతరం మహేష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందించి శాలువాలతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో పాటిల్ విజయభాస్కర్ రెడ్డి, గీరి ష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, మహేష్ స్వామి, కూడేరు ఎంపీటీసీ భర్త రామాంజనేయులు, శివరావు, అంకే రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సర్వేలు, ఇంటి పన్నులు వేగవంతంగా వసూలు చేసి వంద శాతం పూర్తి చేయాలని జిల్లా అధికారులు నుంచి పంచాయతీ కార్యదర్శులకు తీవ్ర మానసిక ఒత్తిడి పెరుగుతోందని, రాష్ట్ర మంత్రి, కమిషనర్లు స్పందించి పంచాయతీ కార్యదర్శులతో కోఆర్డినేటింగ్ చేసి సమస్యలను తెలుసుకుని పని భారాన్ని తగ్గించాలని పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వడ్ల శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండల శంకర్ లు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాలోనూ పంచాయతీ కార్యదర్శులు పని ఒత్తిడి వలన వివిధ రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సచివాలయాల సిబ్బంది ఎవరు కూడా పంచాయతీ కార్యదర్శులకు సహకరించడం లేదు,కానీ జిల్లా పై అధికారులు అందరూ పంచాయతీ కార్యదర్శులను టార్గెట్ చేస్తూన్నారన్నారు.

ఏ సర్వేలు అయితే వెనకబడి ఉన్నావో వాటిని పరిగణలోకి తీసుకొని సస్పెండ్, షోకాజ్ నోటీసు లు ఇస్తున్నారని, దీంతో పంచాయతీ కార్యదర్శులు మానసిక ఆవేదనకు గురవుతున్నారన్నారు. రాబోయే రోజులలో అందరూ ముక్కుమ్మడిగా సెలవుల్లో పోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ నాయక్,నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఖాదర్ బాషా, అంజి రెడ్డి, రమణారెడ్డి,సాయిరాం, కొండలు,అమర్నాథ్, సత్యనారాయణ, వెంకటేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తండాలో నవోదయం 2.0 అవగాహన కార్యక్రమం

### నాటు సారా వదిలి... ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప, బెలుగుప్ప తాండలో బుధవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనలో భాగంగా నవోదయం 2.0 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీరామ్, ఏఈ ఎస్ రేవతి సుబ్రహ్మణ్యం, సీఐ జయ నాథ్ రెడ్డి, కృష్ణమూర్తి, ట్రైని డి.ఎస్.పి అస్రప్ అలీ, ఎస్ఐ శివ సర్పంచ్ సాలీభాయి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ నాటు సారా అమ్మిన, తయారు చేసిన చట్టరీత్య నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నాటుసారా ఆరోగ్యానికి హానికరమన్నారు. కుటుంబంలో అనేక అనార్థాలు, దుష్ప్రభావాలు, కొని తెచ్చుకున్నట్లునని, సారా



వదిలిపెట్టి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నాటు సారా తయారీ మానేసిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కొరకు పై అధికారులకుని వేదికలు పంపుతామన్నారు. అనంతరం కళాజాత బృందం తరిమెల రాజా ఆధ్వర్యంలో నాటు సారా వల్ల జరిగే అనార్థాలు, దుష్పరిణామాలపై ఆట పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ లు పీరా నాయక్, రామాంజనేయులు, చలము పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిని తల్లి పేరు మీద మొక్క నాటి సంరక్షించాలి...

### మండల విద్యాధికారి వాణిదేవి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థిని తల్లి పేరు మీద మొక్క నాటి సంరక్షించాలని మండల విద్యాధికారి వాణిదేవి అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం సెట్టూరు మండలం లక్ష్యం పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల లో తల్లి పేరు మీద మొక్క నాటుదాం (ఏక్ పెడ్ మాకీ నామ్) కార్యక్రమం ను కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని సుంకర నవని ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెట్టూరు మండల విద్యాధికారి శ్రీమతి వాణిదేవి పాల్గొని పాఠశాల విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాటిని చెట్లగా ఎదగడానికి ఎంతో కృషి చేయాలని ఇలా చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ప్రకృతి పరిరక్షణ వారిమవుతామని తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం యం . సిరాజుద్దీన్ ఉపాధ్యాయులు సునీత ,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి. ప్రిసిల్లా, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్ కే .మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జెసి పార్క్‌లో హోలీ సంబరాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆయన తెలిపారు. అవకాశం ఉన్నవారు శుక్రవారం ఉదయం 9 గం, లకు పార్క్ నందు సంతోషక రమైన వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలని ఆయన తెలిపారు. రంగోలి వేడుకల్లో ఆయన కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు.

## స్మశాన స్థలాన్ని పరిరక్షించండి



**గుత్తి, మేజర్ న్యూస్ :** మునిసిపాలిటీ పరిధిలో వంకలకుంట సమీపంలోని హిందూ శ్మశాన వాటిక స్థలం కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని దాసరి కాలనీ వాసులు కమీషనర్ జబ్బర్ మీయా కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కాలనీ కి చెందిన సునీల్ రంగయ్య మాట్లాడుతూ హిందూవులకు శ్మశాన వాటిక స్థలాన్ని అధికారులు కేటాయించారన్నారు. కాగా స్థలం అన్యాక్రాంతం అవుతోందని అధికారులు పరిశీలించి స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలని వారు కోరారు. అంతేకాకుండా శ్మశాన వాటిక కు సిమెంటు రోడ్లు వీధిదీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘన నివాళులర్పించిన కొనుదుల రమేష్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి, పట్టణంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి బుధవారం గజమాల సమర్పించి ఘన నివాళుఅర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశాలతో కర్ణాటక నివాసులకు రేషన్ పంపిణీ..

### సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దారు లక్ష్మీదేవి...



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం గోటుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని లేప్రోసి సెంటర్ నందు నివసించుచున్న కర్ణాటక రాష్ట్రం నివాసులైన మూర్తి, అంబిక, నలిని,రంగమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి రేషన్ బియ్యం పంపిణీ అక్కడ ఉన్నటువంటి డీలర్లు అందజేయు లేదని గత సంవత్సరంలో పలు పత్రికల్లో కూడా వార్తలు ప్రచురించడం జరిగినది, అయితే అక్కడ నుంచి వచ్చిన తర్వాత అనంతపురం ప్రభుత్వ వైద్యశాల నందు ఉన్న ప్రభుత్వ డాక్టర్ల సలహా మేరకు పై తెలిపిన వారందరినీ కూడేరు మండల పరిధిలోని,గోటుకూరు గ్రామం లెప్రసీ కాలనీ నందు వారిని తీసుకుని రావడం జరిగినది, వీరికి అనంతపురం జిల్లాఅసిస్టెంట్ కలెక్టర్ వినూత్న వారి ఆదేశాల మేరకు, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ వారు సంబంధిత రేషన్ షాప్ డీలర్ వారికి వెంటనే పిలిపించి పై కుటుంబం వారందరికీ చక్కెర, బియ్యము ఒక్కొక్కరికి ఐదు కేజీల చొప్పున నలుగురికి 20 కేజీలు బియ్యము సరఫరా అందజేసినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీదేవి విలేకరులకు తెలియజేశారు.

## తల్లి, చెల్లిని కోర్టుకు లాగాడు..

▸▸ మొదటి పేజీ తరువాయి

వసూలు చేశారన్నారు. పెళ్లి కానుకలు రద్దు చేయడంతో పాటు మహిళల కోసం గతంలో ఉన్న పథకాలన్నీ తొలగించారన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వేతనాల కోసం నడి రోడ్డుపై రోజుల తరబడి ఉద్యమం చేసినా.. స్పందించకపోగా వారిపై ఎస్మా పెట్టాలని చూశారన్నారు. అలాగే కొందరు మహిళలను విజయవాడకు వెళ్లకుండా అరెస్టు చేశారన్నారు. ఇక తన సొంత తల్లి, చెల్లిని కూడా ఆస్తుల కోసం రోడ్డెక్కేలా చేశారని.. చివరకు కోర్టులకు లాగాడాన్నారు. ఇలాంటి పనులు చేసిన జగన్ రెడ్డి.. మహిళల కోసం ఎంతో చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడం సిగ్గుచేటన్నారు. గతంలో ముఖమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే.. ఎంతో మంది మహిళలు రెడ్డెక్కి ఆందోళనలు చేశారని.. అలాంటి మహిళలను కించపరిచేలా మాట్లాడుతూ.. వారి పై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఆ కేసులన్నింటినీ ఎత్తివేయాలని సభ సాక్షిగా ఒక మహిళగా విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. గతంలో ఒక మహిళను హోం మంత్రిగా చేసి.. ఆమె చేతికి అధికారం ఇవ్వకుండా పని చేయనివ్వకుండా చేశారని విమర్శలు చేశారు. అదే ఇప్పుడు హోం మంత్రి అనిత.. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే స్పందిస్తూ.. మహిళలకే గర్వకారణంగా పని చేస్తున్నారని అన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహం వలనే సాధ్యమవుతోందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..

### అనంత రైతుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు..

అసెంబ్లీ జీరో అవర్ నందు రైతులకు సంబంధించిన చర్చ వచ్చిన సమయంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వ్యవసాయం మరియు అనుబంధ శాఖలకు సుమారు 13వేల 5వందల కోట్ల నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో రైతుల ఇబ్బందులు, సాగు విధానాల గురించి మాట్లాడారు. వాణిజ్య పంటలు ప్రధానంగా డ్రిప్, స్ప్రింక్లర్ల ద్వారా పండించి, విదేశాలకు ఎగుమతులు చేస్తారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ తో...10ఎకరాలు లోపు పొలం ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు ఇచ్చారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్ల విధానంపై పూర్తిగా నిర్లక్ష్యం చేశారని.. 2019లో వారు అధికారంలోకి వస్తే.. 2022వరకు దీని ఊసే లేకుండా చేశారన్నారు. ఎన్నికల ముందు రైతుల నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఉద్దేశ్యంతో 2022 నుంచి నామమాత్రంగా అమలు చేశారని విమర్శలు చేశారు. ఈ క్రమంలో రైతుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే 10ఎకరాలలోపు పొలం ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీతో, ఎస్సీ ఎస్టీలకు వంద శాతం సబ్సిడీతో డ్రిప్ స్ప్రింక్లర్లు ఇవ్వడానికి అనుమతి ఇచ్చారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు..

# ఘనంగా శ్రీ ఆది జగద్గురు రేణుకచార్యుల జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సనాతన హిందు ధర్మంలో స్పష్టమైన మార్పును తీసుకొచ్చిన, వీరశైవ ధర్మసంస్థాపన చేసిన మొట్టమొదటి ఆది గురువు రేణుక చార్యుల స్వాములు అని గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరి బసవన రాజేంద్ర స్వాములు తెలిపారు. స్థానిక వీరశైవ కళ్యాణమండపం వేదికగా శ్రీ రేణుకాచార్యుల జయంతి వేడుకలను బుధవారం వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవిమఠం ఉత్తరాధి కారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్రస్వామి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. శ్రీ ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతిని పురస్కరించుకొని మహనీయుని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరశైవ సంక్షేమ సమాజానికి రేణుకాచార్యులు చేసిన సేవలను కొనియాడారు. ప్రతి వీరశైవుడు తనకు తాను వీరశైవ ధర్మం కట్టుబాట్లు తెలుసుకొని ఆచరించి భవిష్యత్తు తరాలకు తెలియ చేయాలని సూచించారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందన్న విషయాన్ని అందరూ గ్రహించాలని తెలిపారు. ద్వైత, అద్వైత, ఆధ్యాత్మిక విషయాల సారాంశాన్ని భక్తులకు ఉద్బోధించిన ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరీ



బసవ రాజేంద్ర స్వామి భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, రాకెట్ల వీరేష్ స్వామి, ఆమిద్యాల యోగేష్ స్వామి, మఠం కిరణ్ స్వామి, మఠం రామలింగ స్వామి, దేశాయి గంగాధర్, చంద్రిక మల్లికార్జున, చీకల గురికి బొజ్జప్ప, సత్యనారాయణ, జయరామిరెడ్డి, దేశాయ్ ఎర్రి స్వామి, దేశాయి బసవరాజు, మేటి నాగరాజు, ఆర్ డి టి మల్లికార్జున, దేశాయ్ మహేష్, దేశాయ్ రాజశేఖర్, సందీప్ పాటిల్, భువనేశ్వర్ గౌడ్, గూల్యపాళ్యం విజయ్ కుమార్, బూదగవి నవీన్, నీలకంఠ, గుణ, ఆర్టీసీ శంకర్ గౌడ్, కొనకొండ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## హద్దులు మీరిన..
# ప్లానింగ్ అక్రమాలు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

**ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్**

. అనంతపురం నగరపాలక లోని ఆ ప్లానింగ్ విభాగంలో ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేశారని తెలిసింది. అది కూడా తాము ఫలానా ఫలానా వారికి ఇవ్వాల్సిందే లేకుం టే తాము సైతం ఇక్కడ పనిచేయలేమని చెప్పుకునే స్థాయికి ఆ విభాగం దిగజారిం దని తెలుస్తుంది. ఒకలా అనుమ తులు మరోలా నిర్మాణాలు అనంతపురం నగర పరిధిలోని 50 డివిజన్లో ఏ డివిజన్ పరిశీలిం చినా బిల్డింగ్ అనుమతులు ఒకలా తీసుకొని మరోలా ఏర్పాటు చేసుకుంటున్నారు. మరికొందరైతే బిల్డర్లు ఏకంగా పాలకులు ప్లానింగ్ అధికారులతో ఉన్న మంచి సంబంధాల కారణంగా ప్రభుత్వ నిబంధనలకు ఎప్పుడో పాతరేసి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. నివాసానికి రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ గా, రెండు మూడు ఫ్లోర్లకు అనుమతి తీసుకొని నాలుగు, ఐదు, ఆరు, ఏడు ఫ్లోర్లు కూడా నిర్మాణం చేస్తూ ఉండడం విశేషం. ఇదే కాదు మరికొందరైతే ఏకంగా నగరపాలకకు రూపాయి పన్ను కట్టకుండా విచ్చలవిడిగా ఎత్తైన నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత చేస్తున్నా ప్లానింగ్ అధికారులు ఏ ఒక్క అనధికారిక నిర్మాణాలపై కంటి తుడుపు చర్యలకే పరిమితం కావడం. స్థానిక పాలకులకు తెలియకుండా అక్రమ నిర్మాణాలను అదుపు చేయడం తమ వల్ల కాదని చేతులెత్తేస్తుండడం విశేషం.







**మచ్చుకు ఓ రెండు ఉదాహరణకు తీసుకుంటే ...**



మూడవ డివిజన్ వైయస్సార్ స్కూల్ పక్కన

అనంతపురం నగరంలోని అరవింద్ నగర్ మొదటి క్రాస్, ఓల్డ్ సిరి ఆసు పత్రి ఎదురుగా అనధికారికంగా పట్ట పగలే అక్రమ సెల్లార్ ఏర్పాటు చేస్తూ ఉండడమే కాకుండా ఫుల్ డివియే షన్, రోడ్డు స్థలాన్ని సైతం ఓ మూడు అడుగులు ఆక్రమించి , నామమాత్రపు పన్నులతో ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయాన్ని సైతం పక్కదారి పట్టిం చారని 'మేజర్ న్యూస్'కు అందిన సమాచారం మేరకు ఆ వివరాలను అధికారులు దృష్టికి తీసుకెళ్లాము ఆ ప్లానింగ్ లో ఒక అధికారిణి సైతం మధ్యాహ్నం వరకు ఆ ఆక్రమ నిర్మా ణాన్ని తన శక్తికి మించి అదుపు చేసింది కానీ ఆ తర్వాత ఆమె సైతం ఆన్లైన్లో నోటీసులు పంపి, చార్జ్ షీట్ వేస్తామని ఒక రకమైన ఒత్తిళ్ల కార ణంగా అక్కడి నుండి వెళ్లి పోయిందని తెలిసింది . అదేవిధంగా మూడవ డివిజన్లోనే ఓ ప్రాంతంలో ఎలాంటి అనుమతి లేకుండా స్థానిక ఓ కార్పొరేటర్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యా దు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకొని కారణంగా అనుమతి లేకుండా ఆ నిర్మాణం సాగు తుండడం విశేషం. ఇలా చెప్పుకుం టూ పోతే అనంత నగరపాలక సంస్థలో ఒకటి కాదు రెండు కాదు లెక్కకు మించిన అక్రమ నిర్మాణాలు సాగుతూ ప్రభుత్వానికి దరిచేరాల్సిన రూ. కోట్ల ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఇదే విషయంపై 'మేజర్ న్యూస్' పక్కా ఆధారాలతో జనవరి 30, 2025న "మేము బడా మా జోలికి వస్తే ఎవరికైనా దడ" అన్నట్లుగా స్పష్టంగా పలు బహుళ భవంతుల నిర్మాణాలను ఆ కథనంలో పొందుపరిచి అనంత ప్లానింగ్ లో జరుగుతున్న అవినీతి తంతును, పాలక 'అధికారుల అండలేని పేదలపై చూపుతున్న ప్రతాపాన్ని అందులో వివరించాము. అనంత ప్లానింగ్ అక్రమాల్లో జరుగుతున్న అసలైన అవినీతి తంతును లోతుగా మరో కథనంలో మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది.



# వీరశైవ శ్రీ రేణుక చార్య జయంతి వేడుకలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రేణుక వీరశైవ శ్రీ రేణుక చార్య జయంతి సందర్భంగా ట్రాక్టర్ పై చిత్రపటాన్ని పూలమాలతో ప్రత్యేకంగ అలంకరించి పట్టణ పురవీధులకుండా ఊరేగించారు. బుధవారం వీర శైవ సంఘం వారి ఆధ్వర్యంలోన వీరశైవ ధర్మసంస్థాపకులు శ్రీ రేణుక చార్య వాభగవత్పాదుల వారి జయంతి వేడుకల సందర్భంగా వీరశైవం సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ రేణుక చార్యుల స్వామి వారి చిత్రపటాన్ని గ్రామ తిరువీధులలో ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం సభ్యులు ముత్తుస్వామి, వేలూరి మరియప్ప, మంజు, మహేష్ గౌడ, శరభన్న గౌడ, బజాజ్ తిప్పేస్వామి, జగదీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కనేకల్లులో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కనేకల్ పట్టణము నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 14 సంవత్సరాల పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి అడిగి పెడుతున్న సందర్భంగా కనేకల్ పట్టణము నందు వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, ఆర్కే బద్రి, మాజీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, కలేకుర్తి ఉషారాణి, జి శర్మాస్, రఫ్ జి శర్మాస్, రచ్చ మర్రి నాగరాజ్, కొత్తపల్లి వార్డ్ మెంబర్ గోపాల్, కురువ నాగరాజ్, సోషల్ మీడియా శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# దంపతులపై దాడి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని బిజెపి కొట్టాలకు చెందిన గంగాధర్ అనిత అనే దంపతులపై అదే కాలానికి చెందిన సుబ్బు అనే వ్యక్తి రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న సుబ్బు వారిపై దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు కు చర్యలు
## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బీ దేవి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ వారి ఆదేశా ల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము నందు గర్భ స్థ పిండలింగ నిర్ధారణ నిషేధిత చట్టం జిల్లాలో పకడ్బందీగా అమలు పర చుటకు కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేసినట్టు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యందు ఉన్న స్కానింగ్ సెంటర్స్ లో ఎక్కడైనా డాక్టర్లు లింగ నిర్ధారణ చర్యలకు పాల్పడితే అట్టి వారి సమాచారము కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిర్యాదు సెంటర్ నెంబర్ 08554- 228234, కు కార్యాలయం పని దినములలో ఉదయం 10 గం నుండి సాయంత్రం 5 గం ల మధ్య ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచటం జరుగుతుందని అదే సందర్భంలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎంఅండ్హెచ్ఓ ఒక ప్రకటనలో తెలిపారు.

# జర్నలిస్టులకు నివాస స్థలంతో పాటు ఇళ్ళు నిర్మించండి.

▸▸ మొదటి పేజీ తరువాయి

చర్చించడం జరిగిందన్నారు. అప్పట్లో కార్యరూపం దాల్చలేదని, 2019లో వైకాపా అధికారంలోకి రావడంతో ఆ ప్రతిపాదనలు జగన్ బుట్టదాకలు చేశారన్నారు. మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అమరావతిలో రాజధాని నిర్మాణం పనులు పునప్రారంభం అయ్యాయన్నారు. రాష్ట్రానికి ప్రధాన ఆకర్షణగా, ఆదాయవనరుగా మారబోతున్న అమరావతి నగరంలో జర్నలిస్టుల తో పాటు ఎమ్మెల్యేలకు ఇంటిస్థలాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించాలని సంబంధిత మంత్రులకు కాలవ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ
## చదువు, అటెండెన్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని చేపట్టారు 2024-25 సంవత్స రంలో పదవ తరగతి విద్యార్థులు వారు చదువుకొన్న విజ్ఞానాన్ని చదువుల తల్లి అయిన సరస్వతి అనుగ్రహంతో పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కు లతో ఉత్తీర్ణత పొందాలని సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించబడడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యా అధికారి మల్లారెడ్డి చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవాలని ఉద్దేశంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు (పాఠశాలకు 100% అటెండ్స్ ఉన్నవారికి, చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి సెక్షన్లో పదిమంది విద్యార్థులకు) దాదాపు 30 వేల రూపాయలు విలువగల బహుమతులను ముఖ్య అతిథులు ఎంపీపీ పెద్దన్న, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, ట్రైనింగ్ డిఎస్పి అష్రఫ్ ఆలీ, ఎస్సై శివ డిప్యూటీ తహసిల్దార్ సురేఖ, ఆర్ఐ రమాదేవి, చైర్మన్ రుద్రయ్య పాల్గొని ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో 570 మార్కులు పైగా తెచ్చుకున్న విద్యార్థులకు 5116 రూపాయలు, అలాగే ఎస్ఐ శివ 570 మార్కులు పైబడి తెచ్చుకున్న విద్యార్థులకు 5000 రూపా యలు నగదు బహుమతి అలాగే ఎంఈఓ మల్లారెడ్డి ఇంతకుముందు ప్రకటించిన విధంగా 570 మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు హైదరాబాద్ నుంచి బెంగళూరు విమాన ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు పోటీపడి 570 పైగా మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. అలాగే పాఠశాలలో పనిచేసేటువంటి ఆయాలకు, వర్కర్స్ కు, వంట వాళ్లకు దుస్తులు ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, స్వర్ణలత, రేష్మ, రాజేశ్వరి, వనిత, ఉమా శంకర్ ఇమాన్ సాబ్, శ్రీనివాసులు, రమేష్ నాయక్, రాజశేఖర్, శంకర్ రెడ్డి, రామ్మూర్తి, నాగరాజ్, అల్లా బకాష్, రాము విద్యార్థులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై శ్రీవారు

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుల తో పాటు ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. కదిరి పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది స్వామి వారి ఉత్సవంలో బందోబస్తు చర్యలు చేపట్టారు.





జనసేన ఆవిర్భావ దినోత్సవం సభ ఏర్పాట్ల లో భాగంగా కత్తిపూడి లో సమావేశం కార్యక్రమం అనంతరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కత్తిపూడి బాబీ నివాసం లో ఏర్పాటు చేసిన విందుకు ఫుడ్ కమిటీ సభ్యులు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే బోలిశెట్టీ శ్రీనివాస్, ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పచ్చుమట్ల ధర్మరాజు, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తో కలసి పాల్గొన్న జనసేన పార్టీ కార్య నిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్.

అనంతపురం మేజర్ న్యూస్







## పచ్చని చెట్లు.. బొగ్గుపాలు..!

### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బొగ్గుల బట్టీలు

### పట్టించుకోని అటవీశాఖ అధికారులు

**పామిడి, మేజర్ న్యూస్:** పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు... అంటూ అధికా రులు ఉపన్యా సాలు ఇచ్చి మిన్నకుండిపోతున్నారు. ఆ చెట్లను సంరక్షించాల్సిన అటవీశాఖ అధికా రులు ఆదమరచి నిద్రపోతున్నారు. దీంతో పచ్చని చెట్లు బొగ్గుల పాలవుతున్నాయి. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం పర్యావరణ పరిరక్షణకు శాపంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న పచ్చని చెట్లు నిత్యం నరికివేతకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. కోట్లు వెచ్చించి మొక్కలు నాటిస్తున్నాయి. అది కేవలం మె ఎక్కుబడిగానే మిగిలిపోతోంది. నాటే మొక్కల మాట అటు ఉంచితే ఏళ్ల తరబడి పెరిగిన చెట్లను నిమిషాల్లో యంత్రాలతో, గొడ్డళ్లతో నరికి నేలకూల్చుతున్నారు. నిత్యం ఈ తతంగాన్ని చూస్తున్న అన్ని శాఖల అధికారులు తమకు ఏమీ పట్టద న్నట్లు మిన్నకుండిపోతుండడం శోచనీయం. ఇప్పటికే పచ్చదనం తరిగిపోవడంతో వర్షాలు చాలా వరకూ తగ్గిపోయాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే భావిత రాల మనుగడ రాను రాను ప్రశ్నార్థకంగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తంచే స్తున్నారు.పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బొగ్గు బట్టీలు :మండల కేంద్రంలో బొగ్గుల బట్టీలు రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొ స్తున్నారు ఎ. నిత్యం ఆ బట్టీలలో పచ్చని చెట్లు అగ్నికి ఆహుతవుతున్నాయి.

**కంప కట్టెలను మాత్రమే వినియోగించాలి :**

బొగ్గుల బట్టీలకు కంప కట్టెలను మాత్రమే వినియోగించాలి. కంప చెట్లు, వేర్లు కాల్చి బొగ్గులుగా తయా రు చేయవచ్చు. అందుకు అను గుణంగా మూడింటికి అనుమతులు ఉన్నాయి. కంపచెట్లు కాకుండా ఇతరత్రా చెట్లను వినియోగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాము. విచారణ చేపట్టి చర్యలుచేపడతాము.

**కరీముల్లా,**
**ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్, పామిడి.**

పామిడి పట్టణంలో కొండూరు రోడ్డులో ఐదు బొగ్గుల బట్టీలు ఉన్నాయి. తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా మరో రెండు బొగ్గుల బట్టీలు ఉన్నాయి. వీటిలో మూడింటికి అరకొర అనుమతులు ఉన్నట్లు అధికారులు తెలియజేస్తు న్నారు. 44వ జాతీయ రహదారి మీదు గానే పట్టపగలు యథేశ్చగా నరికిన పచ్చని చెట్లను ట్రాక్టర్ల ద్వారా బొగ్గుల బట్టీలకు తరలించడం పరిపాటిగా మారింది. అటవీశాఖ విశ్రాంతి భవనం, ఆయా కార్యాలయాల ముందే ఎన్నో ఏళ్లనాటి వేప, చింత, కానుగ, రావి తదితర చెట్లు దర్జాగా తరలిస్తున్నా ఏ ఒక్క శాఖాధికారి పట్టించుకోక పోవడంతో ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎవరైనా అడిగితే విద్యుత్ తీగలకు అడ్డం ఉంటే విద్యుత్ శాఖ అధికారులు చెప్పింటేనే తొలగించా మని, రైతులకు అడ్డంకిగా ఉన్నందున నరికి తరలిస్తున్నామని పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. దీంతో పచ్చని చెట్లు హరించుకుపోతున్నాయి. దేశంలోనే అనంతపురం జిల్లా కరువు జిల్లాల్లో రెండవ స్థానంలో ఉందని, ఇలా పచ్చని చెట్లు ఇష్టారాజ్యంగా నరికివేస్తే మొదటిస్థానంకు చేరుకుంటుందని రైతులు, ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహిస్తున్నారు.




## లబ్ డబ్ డబ్బు..

## కోచింగ్ క్యాష్ క్యాచింగ్ !!

- డీఎస్సీ కోచింగ్ కు కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్లు ఎంపిక
- కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా నిబంధనలకు నీళ్లు
- రూ, 10 కోట్ల ప్రతిష్టాత్మక ప్రాజెక్టు లో నిందోపనిందలు
- ఆ కోచింగ్ సెంటర్లు ప్రిఫర్ చేసిన ఆ అధికారులకు రూ, లక్షల్లో మామూళ్లు?
- ఇది ఎస్సీ ఎస్టీ లకు ప్రభుత్వ లింకుడ్ కోచింగ్ సెంటర్లు మాయాజాలం

**'మేజర్ న్యూస్ నెట్వర్క్' విశిత పరిశీలనలో పలు విషయాలు ఇలా వెలుగులోకి...**

కూటమి ప్రభుత్వం పేద ప్రతిభావంతులకు మంచి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ ఇవ్వాలని ఒక్కో అభ్యర్థికి రూ.28వేలు ఖర్చు చేస్తూ దాదాపు రూ. 10కోట్లు ప్రాజెక్టు పేరుతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలపెట్టింది. ప్రభుత్వ ఉద్దేశం మంచిదైనప్పటికీ కొందరు ఆ శాఖ ఉన్నత అధికారుల పాప పుణ్యమా అని ప్రభుత్వ లక్ష్యం నీరు గారేలా కనిపిస్తుంది. ఉదాహరణకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా డీఎస్సీ కోచింగ్ ఇచ్చే కోచింగ్ సెంటర్లు ఎన్నో ఉన్నాయి అయితే వాటన్నిటిని పక్కనపెట్టి పోలీస్ ఉద్యోగాలకు కోచింగ్ ఇచ్చే పలు సెంటర్లను అధికారులు ఎంపిక చేయడంలో ఆంతర్యం అవగతం కాక పలువురు నిరుద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. కేవలం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా కొందరు ఆ శాఖ అధికారులు పన్నుతున్న కుట్రగా మరికొందరు అభివర్ణిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డీఎస్సీ కోచింగ్ అనుభవం, కనీస మౌలిక వసతులు లేని కోచింగ్ సెంటర్లను ఎంపిక చేయడం, గతంలో ఏమి తప్పులు లేకపోయినా ప్రస్తుతం ముఖ్యమంత్రిని జైలుకు పంపారు. ఇప్పుడు ఆయన అధికారంలో ఉన్నప్పుడు కొందరు ఆ శాఖ అధికారులు ఇలా డబ్బుకు ఆశపడి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారని కోచింగ్ తీసుకునే పలువురు నిరుద్యోగులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి నిబంధనలకు నీళ్లు ప్రభుత్వం**

తరఫున కోచింగ్ ఇవ్వాలంటే కనీసం రెండు నోటిఫికేషన్లు కోచింగ్ ఇచ్చిన వారై ఉండాలని, జీఎస్టి ప్రతి ఏటా తూచా తప్పకుండా కట్టిన వారే ఉండాలని, సంవత్సరానికి రూ,50 లక్షలు టర్నోవర్ ఉండి కనీసం ఒక్కో నోటిఫికేషన్ లో వందమంది ఎంపికై ఉండాలన్న నిబంధన ఉంది. అయితే ఇవేవీ లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డీఎస్సీ కోచింగ్ కోసం డీఎస్సీ కోచింగ్ ఇచ్చే సెంటర్లు కాకుండా కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్లను ఎంపిక చేశారు. వాటిలో ఇవన్నీ... శ్యామ్ కోచింగ్ సెంటర్ ఎలాంటి కనీస మౌలిక వసతులు కూడా ఆ కోచింగ్ సెంటర్లో పాటించరు. కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్ గా ముద్ర ఉన్న ఆ కోచింగ్ సెంటర్ కు గత రెండు డీఎస్సీ నోటిఫికేషన్లలో 2015,2018 నోటిఫికేషన్లలో కోచింగ్ ఇవ్వలేదు, కానీ ఇప్పుడు ఎంపిక చేశారు. అలాగే స్వయంకృషి కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్, కుమార్ కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్ ను కొత్తగా పెట్టారు వీటిని కూడా ఎంపిక చేయడంపై విమర్శలు దుమారం రేగుతున్నాయి. ఇవే కాకుండా శ్రీ హర్ష కోచింగ్ సెంటర్ ఈ సెంటర్ బ్యాంక్, కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్ గా ముద్రపడింది. అలాంటి ఈ కోచింగ్ సెంటర్ ను కూడా ఎంపిక చేశారు. ఇందులో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటరావు అనే వ్యక్తి డీఎస్సీ తెలుగు ఎస్జీటీ కోచింగ్ ను ఈ ఏడాది నుండి నడుపుతున్నాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం దేశంలో ఏ కోచింగ్ సెంటర్ అయినా కమర్షియల్ పరిధిలోకి వస్తుంది. ఏ విధంగా తీసుకున్న జీఎస్టి రిజిస్ట్రేషన్ అండ్ రిటర్న్లు తప్పనిసరి. వీరు అప్లికేషన్ లోనే జీఎస్టి లేదు. పై వారంతా అప్లై చేయడం వారందరికీ అర్హత లేదని తెలిసినప్పటికీ సంబంధిత ఆ శాఖ అధికారులు ఎంపిక చేయడం పట్ల అవినీతి ఆరోపణలు దుమారం రేగుతున్నాయి. ఇదే విషయాలను డీఎస్సీ కి సిద్ధమవుతున్న ఏ అభ్యర్థిని కదిలించినా డీఎస్సీ కోచింగ్ ఇచ్చే కోచింగ్ సెంటర్లు ఇవి కాదని ఇవన్నీ కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్లని బాహాటంగా బల్ల గుద్ది ఇట్టే చెప్పేస్తారు. ఇందులో ఇంత వ్యవహారం ఆపై ఉన్నత అధికారులు అందరికీ తెలిసినప్పటికీ ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందని, చెడ్డ పేరు వస్తుందని తెలిసినా తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లుగా కోచింగ్ క్యాష్ క్యాచింగ్ అన్నట్లుగా వ్యవహారం తయారైందని స్పష్టంగా కనిపిస్తుంది. మరింత లోతైన సమాచారాన్ని 'మేజర్ న్యూస్ ' మరో కథనంలో పాఠకులకు కూటమి ప్రభుత్వ పాలకులకు అర్థమయ్యేలా వివరించే ప్రయత్నం చేస్తుందని తెలియజేస్తున్నాము.

**సాధారణంగా అందరికీ తెలిసిన విషయమే మామిడి చెట్టుకు మామిడిపళ్లే కాస్తాయి, అదేదో సినిమాలో పాడిన జామ చెట్టుకు జాంపండులే కాస్తాయి అన్నట్లు గా కాకుండా నిరుద్యోగులకు అవసరమైన సెలెక్ట్ చేయాల్సిన కోచింగ్ సెంటర్లు బదులుగా కేవలం స్వలాభం స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు అధికారులు వారి అనంగు కోచింగ్ సెంటర్లకు మామూళ్ల కోసమే అప్పగిస్తూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్సీ ఎస్టీలకు స్వప్రయోజనం కలిగించాలని చూస్తే ప్రాజెక్టును నిందపనిందలతో అపకీర్తిని తెచ్చి పెడుతున్నారు.**

**ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 10 కోట్ల వ్యవహారం ఇది.**

ఆ అధికారులు డీఎస్సీ నిరుద్యోగులకు ప్రయోజనం కలిగించేలా డీఎస్సీని శిక్షణ ఇచ్చే కోచింగ్ సెంటర్లను ఎంపిక చేయకుండా ప్రత్యేకంగా కానిస్టేబుల్ కోచింగ్ ఇస్తున్న కోచింగ్ సెంటర్లను ఎంపిక చేయడం పట్ల సంబంధిత అధికారులకు పలువురు పాలకులకు రూ,లక్షల్లో ముడుపులు అందాయన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందులో సమాచారం ఇది ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వ లింకుడ్ కోచింగ్ సెంటర్ల పేరుతో జరుగుతున్న మాయాజాలమని తెలుస్తోంది.

## వైభవంగా రొళ్ల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు..



రొళ్ల మేజర్ న్యూస్: మడకశిర నియోజకవర్గం రొళ్ల పట్టణంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో 13న కలశ స్థాపన కళ్యాణోత్సవం యోగీశ్వర ఆరాధన 14న బ్రహ్మరథోత్సవం 15న వసంతోత్సవం రొళ్ల కొండపై దివ్య జ్యోతి దర్శనం 16న స్వామివారి ఉత్సవ గరుడోత్సవం 17న పూల పల్లకి 18న సంకీర్తనలు 19న తలనీలాల సమర్పణ 20న101 ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడును.

## ఘనంగా శివలింగ విగ్రహ పునః ప్రతిష్ట



హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో వెలిసిన( శ్రీనివాస్ టాకీస్ వెనుక బాగాన) శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం వేదమంత్రాల నడుమ శివలింగ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశేష జన సందోహం నడుమ వేదమంత్రాలతో గణపతి పూజ. సుబ్రహ్మణ్య పూజ. కలశ పూజ. నవగ్రహ పూజ.మృత్యుంజయ హెూమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి శుభ లగ్న మందు శివలింగ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం తిలకించి స్వామివారికి పూజలు గావించి తమ భక్తుని చాటుకున్నారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పి ఆర్ ఆర్ సుబ్రహ్మణ్యం, సెక్రటరీ ఆంజనేయులు, ట్రెజరర్ ఎం ఎస్ ఎస్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, నామ్ రవి,ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

**- పేద ప్రజలకు అండగా వైయస్సార్‌సీపీ, వీరాంజనేయులు,బొమ్మన శ్రీరామిరెడ్డి**



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా వైయస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవంను వైయస్సార్‌సీపీ సమన్వయకర్త వీరాంజనేయులు, సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సా ర్‌సీపీ స్థాపించి 15 ఏళ్లు పూర్తయిందని 14 ఏండ్ల వైయస్సార్‌సీపీ ప్రయాణంలో మొదటి రోజు నుంచి ఈ పార్టీ పుట్టింది కష్టాల్లో నుంచి ప్రజల కష్టాలను వైయస్సార్‌సీపీ తమ కష్టాలుగా భావించి, ప్రజల తరపున పోరాటం చేస్తూ వస్తోందని తెలియజేశారు. ప్రతిపక్షంలో వైసిపి కూర్చోవడం కొత్త కాదని 10 ఏండ్ల మనము ప్రతిపక్షంలోనే ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి అధికార ప్రతినిధి ఎన్ వి నారాయణ, మత్స్యకార సంఘం అధ్యక్షుడు బెస్త వెంకటనారాయణ,కోఆప్షన్ సభ్యులు మర్తాడు ఆలీభాష,వైయస్సార్‌సీపీ నాయకులు శివపురం తిరుపతయ్య, రమణారెడ్డి, వెంకట రమణ, గురుమూర్తి రెడ్డి,పూల ప్రసాద్,శ్రీకాంత్ రెడ్డి,బెస్త ప్రసాద్ ,నవీన్ , భాస్కర్ రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, రంగస్వామి ఆచారి, ఎల్ రాజు, నాగవర్ధన్ రెడ్డి, అబ్దుల్లా, శీనా నాయక్, బోయ వెంకటప్ప, ఆదిశేషు, నాగ,పుల్లప్ప, ఆంజనేయులు, నాగలింగం, మనోజ్ , మురళి, ముని పాల్గొన్నారు.

## వైసిపి యువత పోరులో పాల్గొన్న యువనేత కొత్తకోట చక్రధర్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కేంద్రంలో వైసిపి యువత పోరు ర్యాలీలో వైసిపి యువనాయకులు, జోనల్ యూత్ ఇంచార్జ్, కొత్తకోట చక్రధర రెడ్డి బుధవారం వెయ్యి మందికి పైగా విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. స్థానిక జడ్పీ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు యువత పోరు ర్యాలీలో లో ఆయన పాల్గొని విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని చక్రధర్ రెడ్డి హెచ్చరించారు.



# విజయ కేశవ..!

## - అనంత క్లబ్‌లో అడ్డంకులు లేకుండా అనుకున్నది సాధింపు
## - అనధికారిక పర్మిట్ రూముతో ఆనందంలో సింధూర
## -ఫలించని ప్రజాప్రతినిధి చర్యల సిఫారసు..
## - ఇక క్లబ్ మందు ఆ ఆటతో గబ్బు గబ్బే..







అనంతపురం, మేజర్ న్యూస్ నెట్వర్క్: అది ప్రభుత్వ స్థలం, ప్రముఖులకు విశ్రాంత ఉద్యోగులకు చివరి గడియల్లో ఆ సమయాన్ని ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటైన అనంతపురం క్లబ్‌ను కొందరు అక్రమ చొరబాటుదారుల కారణంగా ప్రస్తుతం అది కాస్త క్లబ్ గబ్బుగా మరి చూపరులను వికటహాసం చేస్తోంది. వాస్తవానికి అనంతపురం క్లబ్ లక్ష్యం ప్రస్తుతం నీరు కారుతుంది. ఏ విధంగా అయినా అక్రమ సంపాదన ఆర్జించాలనే ఆలోచనలో కొందరు పని కట్టుకొని మరి అక్కడ పాగా వేసినట్లు తెలిసింది. ఇదే విషయంపై 'మేజర్ న్యూస్' అనువు గాని చోట వైన్ షాప్ నిర్వహణ, ఇది చాలదన్నట్లు దాని వెనుక వైపు అనుమతులు లేకుండా మరో గది ఏర్పాటు చేసి పర్మిట్ రూము, ఆ రూముకు వెనకవైపు ద్వారాలు తెరిచి క్లబ్ లోకి మందుబాబులను ఆహ్వానించేలా అసాంఘిక కార్యకలాపాలకు ఆజ్యం పోసేలా వ్యవహారాన్ని నేటికీ చక్కబెడుతు న్నాడు కూటమి అధికారంలో ఉన్నప్పటికీ చక్రం తిప్పుతున్న గుజిరి లాంటి ఓ వైసిపి నాయకుడు. అక్కడ ఆయన మాటే విధంగా ఆయన వేసిన పాచికే శిలా శాసనంగా పాలకవర్గంలోకి వచ్చేవారిని, మాజీలు తాజాలు ఎవరైనా తనకబంధహస్తాల్లో బిగించి ప్రస్తుతం విజయకేతనం ఎగురవేసి వర్ధిల్లుతున్నాడని తెలిసింది.

### ఫలించని ప్రజాప్రతినిధి చర్యల సిఫారసు

అనంతపురం నగర పాలక నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, ఎన్నిక జరగని ఆ ప్రాంతానికి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉన్నప్పటికీ ఆయన నుండి సైతం అనుమతులు లేకుండా యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా ఇది తమదే అంతా తామే అన్నట్లు స్థానిక ప్రజాప్రతినిధి చర్యలు తీసుకోండని సిఫారసు చేస్తున్నప్పటికీ ఆ ఆదేశాలను సైతం పక్కనపెట్టి అనధికారిక పర్మిట్ రూముతో ఆనందంలో సింధూర వైన్ యాజమాన్యం ఉన్నట్లు కనిపిస్తోంది. గత



వారం కిందట ఓ మహానుభావుడు ఎన్నిక జరగని ఆ క్లబ్ కు నేటికీ తానే కార్యదర్శి అని చెప్పుకుంటూనే లేని డొంకను విజయ ఢంకాగా కొందరు పాత్రికేయుల ముందు వర్ణించడానికి కూడా 'మేజర్ న్యూస్' అందులోని తప్పులను భూతద్దంలో పెట్టి మరి ఎత్తి చూపింది. ఇలా చెప్పుకుంటూ పోతే గతంలో కొక్కెన్ దొరికిన ఆ క్లబ్ ను ఈసారి క్లబ్ మందు ఆ ఆటలతో ఆ వైన్ షాపు బ్యాక్ డోర్ తెరిచి ఏ స్థాయిలో గబ్బు గబ్బు గా మారుస్తారో అన్నది తెలియాల్సి ఉంది. అందులో జరిగే లోగుట్టును, క్లబ్ పేరుతో క్లబ్ బయటపెట్టిన ఆ చిరు వ్యాపారల వద్ద తామే పాలకవర్గం అని చెప్పుకుంటున్న ఆ కొందరి చిలక్కొట్టుడు ను "మేజర్ న్యూస్" మరో కథనంలో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

## గ్రామ - వార్డు సచివాలయాల సిబ్బందితో మున్సిపల్ చైర్మన్ సమావేశం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం కార్యాలయంలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు అమినిటీ సెక్రటిరీలు, ఫిట్టర్లు మరియు వాటర్ మెన్ లతో సమావేశం నిర్వహించారు. రానున్నది వేసివి కాలం కనుక నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని వార్డులలో వాటర్ లీకేజ్ లను అరికట్టి నీటి సమస్యలు లేకుండా చేయాలని, అన్ని వార్డులలో కొళాయి నీరు పంపిణీ చేయాలని ఫిట్టర్లను మరియు వాటర్ మెన్ లను అమినిటి సేక్రటరీలు పర్యవేక్షణ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ మోహన్, ఏఈ శంకర్, అమినిటీ సెక్రటిరీలు, ఫిట్టర్లు వాటర్ మెన్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ అశ్వర్థ నారాయణస్వామి వార్షికోత్సవ ఏర్పాట్లు

తాడిపత్రి మేజర్ న్యూస్ : పట్టణంలోని పోరాట కాలనీ ఒకటవ రోడ్డు నందు గల శ్రీ లక్ష్మీ అశ్వర్థ నారాయణ స్వామి మొదట వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ అశ్వర్థ నారాయణ కట్ట పునరుద్ధరణ సేవా సమితి నిర్వాహకులు ఆర్ శివయ్య, విశ్వనాథులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి 13వ తేదీన దాతల సహకారంతో శ్రీ లక్ష్మీ అశ్వర్థ నారాయణస్వామి, నాగదేవతల, వినాయక విగ్రహ ప్రతిష్ట గావించిన సందర్భంగా నేటికీ సంవత్సర కాలం పురస్కరించుకొని నేడు మొదటి వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే మా ఆహ్వానంగా మన్నించి ఉదయం పూజా కార్యక్రమాలకు అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి సామూహిక భోజన కార్యక్రమం లో పుర ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి చేశారు.



# సమస్యల పరిష్కారం వైపు పరిటాల శ్రీరామ్ అడుగులు

**-మరో ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల్ని పరిష్కరించే దిశగా ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అడుగులు వేస్తున్నారు. వరుసగా ధర్మవరంలోని పలు వార్డుల ప్రజలతో కలుస్తున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజలతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నారు. తాజాగా బుధవారం 8,10,18 వార్డుల ప్రజలు, నాయకులతో శ్రీరామ్ సమావేశమయ్యారు. ప్రధానంగా కాలనీల్లో ఇంటింటికీ చెత్త సేకరణ జరగడం లేదని, డ్రైనేజీలు శుభ్రం చేయలేదని, లోఓల్టేజీ సమస్య, చేనేతలకు కరెంటు సబ్సిడీ అందడం లేదని, 18వ వార్డులో రైల్వే సరిహద్దు గోడ నిర్మాణం, సీసీ కాల్వ నిర్మాణం, మరణ ధృవీకరణ పత్రాలు మంజూరులో ఆలస్యం వంటి సమస్యలు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. కచ్చితంగా వీటిన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. మరోవైపు నియోజకవర్గంలోని మరో ఇద్దరు వ్యక్తులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ముదిగుబ్బ మండలం సానేవారిపల్లి గ్రామానికి చెందిన కుషీదాకి లక్షా 7వేలు, ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన కలవకుర్తి లక్ష్మీనరసమ్మకు 40వేలు మంజూరు కాగా.. ఆ చెక్కులను వారికి అందించారు. ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎంతవరకైనా ఖర్చు చేస్తుందని శ్రీరామ్ అన్నారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరంలో జాబ్ మేళా

**-32 మందికి ఉద్యోగాలు అవకాశాలు**





**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ చొరవతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్ మరియు సిడాప్ సంయుక్త గౌరవ శ్రీ దీపక్ రెడ్డి సీడాప్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 5 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళా ఇంటర్వ్యూలకు 56 మంది పాల్గొనగా అందులో 32 మంది 5 కంపనీలకు ఎంపికయ్యారు. అనంతరం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం ప్రాంతంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని ప్రత్యేకంగా యువత కోసం ఉపాధి మరియు శిక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉద్యోగ మేళా ద్వారా ధర్మవరం యువతకు నూతన అవకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల వారికి మరింత ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మూర్తి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ %జీ.ఎ%. సురేష్ బాబు, నైపుణ్యాభివృద్ధి అధికారి బి. హరికృష్ణ, ప్లేస్ మెంట్ అధికారి %ఖ% తేజ్ కుమార్, స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది మరియు సీడాప్ సిబ్బంది ఎంప్లాయిమెంట్ అధికారి మరియు కళాశాల సిబ్బంది బిజెపి నాయకులు అంగజాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్, నాపరాతి పరిశ్రమల సమస్యను పరిష్కరించండి

**- పరిశ్రమల శాఖ మంత్రికి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, గ్రానైట్, నాపరాతిపరిశ్రమల యజమానులు**



**తాడిపత్రి మేజర్ న్యూస్** :గ్రానైట్, నాపరాతి పరిశ్రమల సమస్యను పరిష్కరించండి అంటూ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అమరావతిలోని సచివాలయంలో బుధవారం రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను కోరారు. ముందుగా తాడిపత్రి గ్రానైట్, నాపరాతి పరిశ్రమ యజమానులు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని కలిశారు. వినతి పత్రం సమర్పించి పరిశ్రమలకు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. అనంతరం ఆయన గ్రానైట్, నాపరాతి పరిశ్రమ యజమానులతో కలిసి మర్యాదపూర్వకంగా మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సర్ చార్జీలు, రాయల్టీ, మరియు రాయితీలపై ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన కు వివరించారు. మూతపడ్డ పరిశ్రమలకు పునర్జీవం కల్పించి తాడిపత్రి పరిశ్రమ ప్రాంతాన్ని ఆదుకోవాలని అన్నారు. అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి చెందుతున్న ప్రాంతం తాడిపత్రి అని ఆయన వివరించారు. ఈ విషయంపై స్పానుకులంగా మంత్రి స్పందిస్తూ ప్రభుత్వంతో సమస్యను చర్చించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి గ్రానైట్, నాపరాతి పరిశ్రమ యజమానులు పాల్గొన్నారు.

# రాస్ దివ్యాంగుల పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** ఎన్కేసీ సేవా సమితి ఆధ్వర్యంలో రాస్ దివ్యాంగుల పాఠశాలకు బుధవారం వాటర్ ప్యూరిఫైర్ అందజేశారు. ఈ కార్యక్రమానికి కవి, రచయిత, అధ్యాపకులు గుంటి మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి పరదేశి నాయుడు, ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు కె.పి.రాజులు ముఖ్యఅతిథులుగా హాజరై వాటర్ ప్యూరిఫైర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో ప్రతిఒక్కరూ సేవాభావాన్ని అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల పట్ల మానవత దృక్పథంతో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దివ్యాంగులను తీర్చిదిద్దుతున్న రాస్ పాఠశాల ప్రతినిధులను, వారి అవసరాలను తెలుసుకొని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఎన్కేసీ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్.కమలనాథ్ను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా అధ్యక్షులు రియాజుద్దీన్, సభ్యులు శ్రీకాంత్, ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ ప్రతినిధులు సాకే సుధాకర్, శంకర్ రెడ్డి, పవన్ లింగాల, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్సిపి లక్ష్యం

**- మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ కేంద్రం గోరంట్ల మండల కేంద్రంలో ఘనంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. 14వ వసంతాలు పూర్తి చేసుకుని నేడు 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో మరియు గోరంట్ల మండల కేంద్రంలో స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో మాజీ మంత్రి, సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు మరియు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి ఉషాశ్రీచరణ్ కలిసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# యువత ఫీజు పోరుకు సిద్ధం

**జగన్ అన్న సైన్యం**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో జగన్ ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షురాలు మాజీ మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో జరుగబోయే యువత ఫీజు పోరు కార్య క్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వైఎస్ఆర్సిపి నాయకులు రాంపురం గోపాల్ రెడ్డి, రామంజప్ప, వడ్డీ శేఖర, నల్లప్ప, చెన్నకేశవులు, నారాయణ, వెంకటేశులు, చిన్న అంజి తదితరులు పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు.

దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత క్యాంపు...

# నేటినుంచి వినికిడి యంత్రాల ఉచిత పంపిణీ

**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలోని పరిటాల రవీంద్ర ఆడిటోరియం నందు ఈనెల 13, 14 ,15 తేదీల లో మూడు రోజులపాటు ఉచిత క్యాంప్ నిర్వహించబడును అని పరిటాల క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి (బి పి ఎల్) తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న (చెవుడు) వినికిడి సమస్య ఉన్న ఎల్కేజీ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకు ఈ క్యాంప్ నిర్వహించబడును. సమస్య ఉన్న వారికి క్యాంపు నందు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి దాదాపు ఒక్కొక్కటి 25000 నుంచి 30000 రూపాయల విలువగల మిషన్ ఇన్స్ట్రుమెంట్ ను ఉచితముగా సంస్థ ఆధ్వర్యంలో అందించబడును. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా అందించబడును .కావున ప్రజలు ఈ క్యాంపుకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసినదిగా విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకు తెలియజేస్తున్నాము అని వారు తెలిపారు.

# రూట అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు పద్మావతి అధ్యక్షతన రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట -ఏపి) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయునుల ప్రతిభా సేవలు పిల్లలతో ఆత్మీయత, అభిమానం, ప్రేమ గురించి కొనియాడారు. అలాగే మరికొందరు మహిళలు సమాజ నిర్మాణంలో మహిళా పాత్ర స్త్రీలు ఉన్నత శిఖరాన్ని ఎదగడాన్ని విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అయిషా, పాఠశాల ఉపాధ్యాయులు ఫర్ జాన పర్వీన్, ప్రతిభ భారతి, రూబీనా,సుగుణమ్మ, ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు గుల్నాజ్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ హై స్కూల్ ఉపాధ్యాయులు, రూట జిల్లా సంయుక్త అధ్యక్షులు మసివుల్లా, నబిరసూల్, ఆరిఫ్అలి, అల్లాబకష్, షాహిద్, పిడి రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ తహశీల్దార్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండలంలో ప్రతిరోజు విధులు నిర్వహించడానికి రెగ్యులర్ తాహసిల్దార్ ను నియమించకపోవడంతో మడకశిరలో విధుల నిర్వహిస్తున్న తహసిల్దార్ కరుణాకర్ ఇంచార్జ్ గా గుడిబండ కార్యాలయం నందు విధులు నిర్వహిస్తున్న ప్పటికీ.. సమయానికి అందుబాటులో లేకపోవడంతో తహసిల్దారు కార్యాలయం వద్ద ప్రజలు ఇంటి పట్టా కుల ధ్రువీకరణ ఆదాయ గృహ నిర్మాణం పలు రకాల ధ్రువీకరణ పత్రాలు పొందడం కోసం చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని సంబంధిత అధికారులు రెగ్యులర్ తహసిల్దారును నియమించాలని తెలియపరిచారు.

## సీహెచ్‌సీలో 24 గంటలు వైద్యం అందేలా చర్యలు..

### – వైద్య అధికారి రోహినాథ్



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రభుత్వ వైద్య సేవలు రోగులకు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని వైద్యాధికారి రోహినాథ్ తెలియజేశారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సీహెచ్ సీ వైద్య అధికారిగా రోహినాథ్ రావడంతో సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన ప్రతిరోగిని మెరుగైన చికిత్సలు అందజేస్తామని తెలిపారు.హాస్పిటల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందిస్తామ న్నారు.. ఈ కార్యక్రమంలో వైద్యులు రంగనాయకులు, చంద్రకళ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందించిన పరిటాల శ్రీరామ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని సానేవారిపల్లికి చెందిన నిరుపేద మహిళ కుషీదాకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1,47,295, చెక్కును బుధవారం ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అందజేశారు. తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం లక్షలాది రూపాయలు అప్పులు చేసిన నిరు పేద కుషీదా కుటుంబం వ్యయం చేయడం జరిగిందని, నిరుపే దలను ఆదుకోవాలంటూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా నిధులు మంజూరైనట్లు ఆ కుటుంబీకులు తెలిపారు. చికిత్స నిమిత్తం లక్షలాది రూపాయలు రుణం చేయడం జరిగిందని, ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజంలో గౌరవ స్థానం సంపాదించాలి

### – బిజెపి నాయకులు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదివి సమాజంలో గౌరవ స్థానం సంపాదించాలని బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా తెలిపారు. మండల పరిధిలోని టీఎన్ పల్లి జడ్పీ హైస్కూల్ కస్తూరిబా బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు ఆసన్నమైన సందర్భంగా విద్యార్థులకు అట్ట, పెన్నులు పంపిణీ చేసి పరీక్షలు బాగా రాయాలని తెలియజేశారు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు తల్లి దండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి నట్లయితే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు బిజెపి నాయకులు ఇంతియాజ్, నాగార్జున, టిడిపి యువ నాయకులు రాహుల్ పాల్గొన్నారు.

## యాదవ్ సామాజిక వర్గానికి లభించిన ప్రాధాన్యత

### – యాదవ సంఘం నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: యాదవ్ సామాజిక వర్గానికి చెందిన బీద రవిచంద్ర యాదవ్ ను కూటమి తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంపై యాదవ్ సామాజిక వర్గానికి లభించిన గుర్తింపు అని, తమ సామాజిక వర్గ సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమికి తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామని యాదవ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి టిడిపి ఆరంభం నుండి ప్రాధాన్యత కల్పిస్తోందని, బడుగుల సంక్షేమం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక పథకాలు ప్రణాళికలు అమలు చేస్తోందని, రాజ్యాధికారంలో తగు ప్రాధాన్యత కల్పిస్తోందని, బడుగుల సంక్షేమానికి కట్టుబడి కూటమి ప్రభుత్వానికి తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు చిన్నగాని నరసింహా యాదవ్, రాజేష్ యాదవ్, నారాయణ స్వామి యాదవ్, గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద బుధవారం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరల కప్ప ఆధ్వర్యంలో నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈరలకప్ప మాట్లాడుతూ, దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు. ప్రజా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధికై వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారన్నారు . పార్టీని స్థాపించిన జగన్మోహన్ రెడ్డికి వ్యక్తిగతంగా ఇతర పార్టీల నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ జగన్మోహన్ రెడ్డి వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే ఆ పార్టీల మోసపూరిత హామీలను ప్రజలు గుర్తించారన్నారు. ప్రస్తుతం



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతాందన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి , జిల్లా ఎస్ఎస్సి అధ్యక్షులు జమానిపల్లి నరసింహామూర్తి, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, రంగే గౌడ్, వైఎస్ఆర్సిపి నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా..

## ప్రజల కోసం పరితపించే నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి

### – పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నియోజకవర్గ సమన్వయకర్త దీపిక

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ సమన్వయకర్త టియన్ దీపిక ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట నడిచిన పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైఎస్ఆర్సిపి లక్ష్యం అని అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువత పోరు, కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి లో జరగనున్న నిరసన ర్యాలీ కార్యక్రమానికి



హిందూపురం నుండి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక దివంగత నేత వైయస్ రాజశే ఖర్ రెడ్డి విగ్రహం వద్ద బుధవారం మండల కన్వీనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైఎస్సార్సీపి ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం పుట్టపర్తిలో నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ విజయమ్మ, అబ్దుల్ కలం, సంజీవరెడ్డి, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, రమణారెడ్డి, నిజాం, రెడ్డిపీరా



ముస్తఫా, సూర్య నారాయణ, ఆది, నరేంద్ర, భయ్యా రెడ్డి శంకర వినోద్ బాబ్జాన్ నరసింహులు, గంగాధర తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఐసిడిఎస్ పీడీగా శ్రీదేవి నియామకం

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ గా శ్రీదేవి ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో ఏసిడిపిఓ గా పనిచేస్తున్న శ్రీదేవికి పదోన్నతులు కల్పించి శ్రీ సత్యసాయి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ గా నియమించారు. ఓబులదేవరచెరువు సిడిపిఓ గా పనిచేస్తున్న సుధా వరలక్ష్మిని శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జి పిడిగా నియమించిన ప్రభుత్వం కొంతకాలం తర్వాత పిడి గా బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ గా పనిచేస్తున్న సుధా వరలక్ష్మిపై అనేక అవినీతి ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నూతన పిడి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీ సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పీడీ గా నియమితులైన శ్రీదేవి సోమవారం బాధ్యతలు చేపట్టనున్నట్టు సమాచారం.

## ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో రక్తదానం



పరిగి మేజర్ న్యూస్: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని చత్రపతి శివాజీ యువసేన బిజెపి నాయకులు బంగారు చంద్ర తెలిపారు బుధవారం హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో సేవ మందిర్ కు చెందిన ప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు వైద్యులు సూచనల మేరకు రక్తం అవసరమని వాళ్లు బంధువులకు తెలియజేశారు విషయం తెలుసుకున్న బంగారు చంద్ర అక్కడికి చేరుకొని రక్తదానం చేశారు ఇప్పటికీ 23 సార్లు రక్తదానం చేశారు. చత్రపతి శివాజీ యువసేన సభ్యులు ఏ క్షణంలో అయినా రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు సరస్వతి పూజ



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం పదవ తరగతి విద్యా ర్థులు సరస్వతి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి పూలతో అలంకరించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లను ఉపాధ్యాయులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు సిద్దా రెడ్డి, ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, విశ్వనాథరెడ్డి, గంగా ధర్, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హలో సైనికా...చలో పిఠాపురం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలో ని రోడ్లు భవనాలు అతిథి గృహం నందూ జన సేన పార్టీ ఇన్చార్జి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో హలో సైనిక.. ఛలో పిఠాపురం పోస్టర్ల ను విడుదల చేసారు. పిఠాపురం నియోజక వర్గంలోని చిత్రడా లో 14 వ తేదీన జరుగు తున్న జనసేనపార్టీ 12 వ ఆవిర్భావ సభకు తరలి రావా లని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చలపతి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, చక్కా రమణ, అంజిబాబు, రాజేంద్ర ప్రసాద్, ఐటీ వింగ్ రాజేంద్ర, అరవింద్, గణేష్ నాయక్,గంగరాజు,శివశంకర్ పాల్గొన్నారు.

# అనంతలో దద్దరిల్లిన వైసిపి 'యువత పోరు'

- జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన విద్యార్థులు, యువకులు, వైసీపీ శ్రేణులు
- జెడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ – కలెక్టర్ వినోద్‌కుమార్‌ను వినతిపత్రం అందజేత
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని వైసిపి నేతల డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని, యువత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అనంతపురంలో నిర్వహించిన 'యువత పోరు' హోరెత్తింది. ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో యువత కదంతొక్కారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు భృతి అందించాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుంది. దారిపొడుగునా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ యువత ముందుకు సాగింది. కలెక్టరేట్ వద్ద వైసీపీ నేతలు ప్రసంగించాక జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అనంత వెంకటరామిరెడ్డి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు ఫీజురీయింబర్స్ మెంట్ అందక తీవ్రంగా



ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రతి త్రైమాసికానికీ డబ్బులు ఠంచనుగా జమ అయ్యే పరిస్థితులు ఉండేవని, కానీ నేడు 5 త్రైమాసికాలు గడిచిపోయినా బకాయిలు పడిపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా గత ఏడాది జనవరి మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా ఇదే కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు. ఎన్నికలు అయిన తర్వాత జూన్‌లో అయినా ఇచ్చారా అంటే అదీలేదన్నారు. అప్పటి నుంచి ఇదే సమస్య ఉందన్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన వసతి దీవెన పరిస్థితి కూడా అంతేనని పేర్కొన్నారు. మొత్తంగా చదువుకుంటున్న విద్యార్థులకు పడ్డ బకాయిలు రూ.4,600 కోట్లు అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని.. ఈ రెండు పథకాలకు సరిపడా నిధుల విడుదలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పెంచి సకాలంలో వాటిని విడుదల చేయాలని



కోరారు. యువత పోరుకు ఐక్య విద్యార్థి, యువజన, కుల సంఘాల నేతలు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నాయి. కార్యక్ర మంలో ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయ కర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి, వైసీపీ యుజవన విభాగం జోనల్ అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలరుల, ఇతర ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల జిల్లా, నియోజకవర్గాల అధ్యక్షులు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్

# 'రైతులకు శాపంగా మారుతున్న రసాయన వ్యర్థాలు' అనే కథనానికి స్పందన

పరిగి మేజర్ న్యూస్: కొడిగేనహళ్లి పంచాయతీ కాలువపల్లి గ్రామంలో టెక్సపోర్ట్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ డిజైన్స్ వ్యర్థపు రసాయన నీరు 3 కిలోమీటర్లు బోరెడ్డిపల్లికి గ్రామానికి సమీపంలో ఈ కంపెనీ వాళ్ల సంబంధించిన భూమిలో వ్యర్థపు నీరు అక్కడ ఉన్న రైతుల పొలంలోకి వెళుతున్నాయి అని రైతులు ఫిర్యాదు మేరకు పరిగి మండలం తాసిల్దార్ హసీనా సుల్తానా విచారణ చేసి నోటీసులు అందజేశారు.నిషా గార్మెంట్స్ లోని వ్యర్థాలనీరును ఫాక్టరీ నందు ఇంకుడు గుంతను తవ్వించి వ్యర్థాల నీటిని సదరు గుంతలో వదులుకోవలసిందిగా సూచించారు. గార్మెంట్స్ లోని వ్యర్థాలనీరును పోవుటకు పర్మనెంట్ గా ఇంకుడు గుంతను తయారు చేసుకొనవలెనని తెలియజేశారు . ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని యెడల మీపై తగు చర్య తీసుకోనుటకు పై అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. పొల్యూషన్ అధికారి ప్రసాద్ ఫ్యాక్టరీలో




విడుదలవుతున్న రసాయన రంగుల నీటిని పరిశీలించి రైతుల పొలం దగ్గరకు వెళ్లి కంపెనీ యాజమాన్యానికి



హెచ్చరించారు. టెక్సపోర్ట్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ (నిషా గార్మెంట్స్) హెచ్ఆర్ రామచంద్రమూర్తి వివరణ కోరగా గత మూడు రోజుల నుంచి లీకేజ్ కావడంతో ఈ డిపార్ట్మెంట్ కు సంబంధించిన లేబర్స్ సక్రమంగా రాకపోవడంతో ఇలా జరిగింది రాబోవు రోజులలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటామని తెలిపారు.

## ఏప్రిల్‌లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి అదనపు లబ్ధి..

### – కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి.మేజర్ న్యూస్: 2016-17 నుండి 2023-24 వరకు మరియు పీఎం ఏవై , 2016-17 నుండి 2021-22 వరకు గృహ నిర్మాణ శాఖ ద్వారా మంజూరై వివిధ దశలలో ఉన్న లబ్ధిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు.శ్రీ సత్యసాయి జిల్లా నందు 71,969 ఇల్లు మంజూరు కాగా, అందులో 25,203 గృహాలు పూర్తి అయ్యాయని, 40,024 గృహాలు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయనారు.బిఎల్ స్టేజి నందు %ాజ 1548,దీజ 9009,ాు% 548 లబ్ధిదారులు ఉన్నారు. వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ కమ్యూనిటీ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేయడం జరుగుతుందని, సంబంధిత అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు సహాయకులు, ఎంపిడివో లు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రాయదుర్గంలో డ్రోన్ ఆధారిత పోలీసింగ్

### – అర్బన్ సీఐ జయానాయక్



రాయదుర్గం, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ పి.జగదీష్ బాబు ఆదేశాలతో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, అర్బన్ సీఐ జె.జయానాయక్ ఆధ్వర్యంలో అర్బన్ స్టేషన్ ఆవరణలో బుధవారం డ్రోన్ నిర్వహణపై పోలీసులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణపై అర్బన్ సీఐ జయానాయక్ మాట్లాడుతూ నేర నియంత్రణ , శాంతిభద్రతల పర్యవేక్షణలో డ్రోన్ సాంకేతికత ను వినియోగించుకోవడంపై అనంతపురం ఈ - సర్వైలాన్స్ నుండి వచ్చిన డ్రోన్ శిక్షకుడు వీరేంద్ర శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణలో బొమ్మనహాళ్ , డి.హీరేహాళ్, గుమ్మగట్ట ఎస్ఐలు, సర్కిల్ లోని పోలీస్ స్టేషన్ల నుండి 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు హనుమంత వాహనంపై శ్రీవారు

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా (గురువారం రాత్రి) స్వామివారు హనుమంత వాహనంపై తిరిమాడవీధులలో ఊరేగను న్నారు. ఆలయంలో ప్రత్యేక పూలతో స్వామివారికి విషెస్ అలంకరణ చేసి ఆపై హనుమంత వాహనంపై స్వామి వారు కొలువై తిరుమా డ వీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ప్రధానా ర్చకులు, ఈవో ఆలయ తెలిపారు.



# కూటమి పార్టీని అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు

**-తవ్వే కొద్ది బయటపడుతున్న ప్లంబర్ యూనియన్ దౌర్జన్యకాండ**
**-అక్రమాలకు అడ్డొస్తారని అదును చూసి వేటు వేస్తున్న వైనం**
**-కేసుల భయంతో బయటకు రాని యూనియన్ సభ్యులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్లంబర్ యూనియన్ లోని కొందరు వ్యక్తుల అక్రమాలు దౌర్జన్యాలు చేయడం అదును చూసి కేసులో ఇరికించడం వారికి రివాజుగా మారింది. గత ప్రభుత్వ వైసిపి హయాంలో వారిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వం తమకోసం కేటాయించిన భూమిలోని ప్లాట్లను బినామీ పేర్లతో యూనియన్ లోని ముగ్గురు వ్యక్తులు దోచేసిన సంగతి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ప్రభుత్వం మారగానే తమ అక్రమార్జనకు యూనియన్ లో కొందరు సభ్యులు ఎక్కడ అడ్డుపడుతారో నన్న భయం వారిలో మొదలైనట్లుంది. ప్లాట్ల కేటాయింపులు యూనియన్ లోని అధిక భాగం సభ్యులకు మొండి చేయి చూపటమే. దీంతో యూనియన్ లోని ఆ ముగ్గురు వ్యక్తులు కూటమి ప్రభుత్వంలో అధికారాన్ని చలాయించే ఓ పార్టీని ఆశ్రయించినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో వైసిపి నేడు కూటమిలోని ప్రభుత్వం కూడా ప్లంబర్స్ యూనియన్ లోని ముఖ్య నాయకుల అక్రమాలు దౌర్జన్యాలకు బహిరంగంగా సహకరిస్తుండడంతో వారి అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.

**అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయింపు.....**

యూనియన్ లోని ఆ ముగ్గురు నాయకుల అక్రమాలు దౌర్జన్యాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారిని అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేసే పరిస్థితి ఏర్పడుతుంది.దీంతో 650-2సర్వే నంబర్ లో ప్లంబర్స్ కు రెండు ఎకరాలు కేటాయించగా అందులో 43 పట్టాలు యూనియన్ లోని ముగ్గురు ప్రధాన నాయకులతో పాటు వైసీపీ చెందిన కొందరు వ్యక్తులు బినామీ పేర్లతో ఏకంగా 10 పట్టాలు పొందినట్లు యూనియన్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వ మారగానే అన్యాయాన్ని గుర్రైన వారికి 1000 ఏనుగుల బలం వచ్చినట్లయిఇంది. దీంతో అన్యాయానికి గుర్రైన కొందరు వ్యక్తులు కూటము ప్రభుత్వాన్ని ఆశ్రయించి న్యాయం పొందాలని తీర్మానించుకున్నారు. విషయం తెలుసుకున్న ఆ ముగ్గురు యూనియన్ నాయకులు ప్రస్తుత ప్రభుత్వంలోని పార్టీ నాయకులను తమ బుట్టలో వేసుకొని మళ్లీ ఎదురు తిరిగిన వారిపై అరాచక పర్వానికి తెర లేపారు. అర్హులైన వారికి మొండి చేయి చూపుడమే కాకుండా వారిపై అరాచకాలు, దౌర్జన్యం, మానసిక క్షోభకు గురిచేసే పరిస్థితి ఏర్పడింది. రెండు నెలల క్రితం తమ ఆన్యాయం జరిగిందని కొందరు వ్యక్తులు ప్లాట్ల వద్దకు వెళ్లి చట్ట విరుద్ధంగా కూల్చివేతకు ప్రయత్నించారు. దాని ఆసరాగా తీసుకున్న యూనియన్ నాయకులు వాటి ముసుగులో ప్లాట్ల వద్దకు వచ్చిన వారితో పాటు వాటికి ఎటువంటి సంబంధం లేని ఆరు మందిని ఈ కేసులో ఇరికించి వారిని మానసికంగా హింసిస్తున్నారన్న ఆరోపణలు ఆ యూనియన్ వర్గాలే వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ పెద్దలు ఆలోచించాల్సిందేమో..**

స్వలాభం కోసం అక్రమాలకు బరితెగిస్తున్న ప్లంబర్స్ యూనియన్ పై చర్యలు తీసుకోవాల్సింది పోయి వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుండడంపై పట్టణ ప్రజలు చీదరించుకునే పరిస్థితి ఏర్పడుతోంది. పై స్థాయిలో అక్రమార్కులకు చేయూతనివ్వద్దండని చెబుతున్న కిందిస్థాయిలో మాత్రం తమ సొంత లాభం కోసం అర్హులను తొక్కిపడేసి మానసికంగా హింసిస్తూ మరోవైపు అక్రమ కేసులు బనయించడం ఎంతవరకు సమంజసమని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చేస్తే న్యాయం చేయాలి లేదంటే మిన్న కుండి పోవాలి అంతేగాని వారిని హింసించడం తీరని ద్రోహం చేయడం సరైన చర్య కాదని బహిరంగంగా పలువురు తమ అసంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి ధర్మవరం పట్టణంలో నెలకొంది

# మంత్రి ఇలాకాలో ఆక్రమణలా....సిగ్గు...సిగ్గు..

**-650-2 సర్వేనెంబర్లలో అక్రమాలపై విచారణ జరిపించాలి**
**-ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** సాక్షాత్తు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇలాకాలో భూ దోపిడీనా .. సిగ్గుగా ఉంది వెంటనే విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో 650-2 సర్వేనెంబరులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో ముసుగు మదు మాట్లాడుతూ.... మంత్రి ఇలాకాలో 650-2 సర్వేనెంబరులో రూ.60కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకుని ప్లంబర్స్ యూనియన్ నాయకులు కుమ్మక్కై ఆ భూమిని అర్హులైన ప్లంబర్లకు అందకుండా తమ బినామీ పేర్లతో నొక్కేశారన్నారు. వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్, మున్సిపల్ కమిషనర్ వారి అవినీతి అక్రమాలకు పూర్తిగా సహకరించారన్నారు. యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు నాయకులు దాదాపు 30 నుంచి 35 పట్టాలు తమ బినామీ పేర్లతో దోచేశారన్నారు. అప్పటి అధికార పార్టీ వైసిపి సహకరించినందుకు నజరాగా అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి అనుచరులు కూడా 10 పట్టాలు అప్పనంగా ఇచ్చేశారన్నారు. పేద భూములు కాజేసిన వారిపై చట్టపరంగా తీసుకొని అసలైన అర్హులకు విలువైన పట్టాలు అందేలా చర్యలు తీసుకుని సదరు వ్యక్తులపై 420 కేసులు నమోదు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అంతకు మునుపు ధర్నా జరుగుతున్న సమయంలో కార్యాలయంలో పనిచేసే అధికారులు కూడా కార్యాలయంలోకి వెళ్లకుండా సిపిఐ నాయకులు అడ్డుకున్నారు. విధులు నిర్వహించకుండా మమ్మలను అడ్డుకుంటే ఎలా కార్యాలయం ఏవో కుప్రా సిపిఐ నాయకులతో వాదించడంతో ఆర్డీవో వచ్చేవరకు ధర్నా విరమించేది లేదని తెగేసి చెప్పారు. దాంతో ఆర్డీవో క్యాంపులో ఉండటంవల్ల ఆయన ఆదేశాల మేరకు తాసిల్దార్ నటరాజ్ ధర్నా వద్దకు చేరుకొని సిపిఐ నాయకులతో చర్చించారు. 650-2 లో జరుగుతున్న అక్రమ నిర్మాణ పనులను ఆపి వేయించి భూ అక్రమనకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా విచారణ జరిపి భోగస్ అని తేలితే కేసులు నమోదు చేయిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. ఈ ధర్నాలు సిపిఐ నాయకులు రవికుమార్, రమణ, చేనేత నాయకులు పోలా లక్ష్మీనారాయణ, సిపిఐ నాయకురాలు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామాల బాట పట్టిన పోలీసులు... గ్రామాల్లో పల్లెనిద్ర

**గ్రామాలలోసమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు**





**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలలో పోలీస్ అధికారులు గ్రామస్తులతో మమేకమై గ్రామాలలో నెలకొన్న పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామాలలో సమస్యలు గొడవలు జరగకుండా వాటిని నివారించే కార్యక్రమం లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ,అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకుడు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ దుర్గాంజనేయ స్వామి కొండపై నిర్వహించిన వివాహానికి వైసిపి నాయకులు దాసరి వెంకటరమణ,శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.చిన్న జలాలపురం గ్రామానికి చెందిన భార్గవ్ వివాహంనకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వైవాహిక జీవితం సుఖ,సంతోషాలతో నిండు నూరేండ్లు ఉండాలని దీవించారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు కరువు



**-ఎస్ఎఫ్ఐ**

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల వ్యాప్తంగా వున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీసం తాగడానికి తాగునీరు కూడా కరువుగా వుందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోనిఆనందరావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో కనీసం విద్యార్థులకు త్రాగునీరు లేని దుస్థితి ఏర్పడిందని ఎస్ఎఫ్ఐ నాయకులు రాచేపల్లి సూర్యప్రకాష్ మండిపడ్డారు. పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ఉన్న అది పని చేయని పరిస్థితి ఎర్పిడిందని తెలియజేశారు. విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు.విద్యార్థులందరికి సరైన భోజనం, త్రాగునీరు అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## ఆసిఫ్ ఆధ్వర్యంలో 'యువత పోరు'కు బైక్ ర్యాలీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 'యువత పోరు' కార్యక్రమంలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి యువ నాయకులు ఆసిఫ్ ఆధ్వర్యంలో వందలాది మంది యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత నగరంలోని 1వ డివిజన్ ఎర్రనేల కొట్టాల నుంచి శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్ మీదుగా జిల్లాపరిషత్ కార్యాలయానికి చేరుకుంది. అక్కడి నుంచి సప్తగిరి సర్కిల్, సంఘమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. ఈ బైక్ ర్యాలీలో ప్రజా వ్యతిరేకపాలన అందిస్తున్న టీడీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. బైక్ ర్యాలీలో కార్తీక్, శాషు, పవన్ కళ్యాణ్, సొహైల్, ఇద్రీష్, వసీం, దేవ, శవాలి, చరణ్, రేణు, కిరణ్ కుమార్, విశ్వ, తన్వీర్, అభిరాం, పవన్, దాదు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశవంతంగా ఫ్యాషన్ టూర్..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఎల్లప్పుడూ సృజనాత్మక సరిహద్దులను అధిగమించడం, ఫ్యాషన్ను ఒక కళారూపంగా పునర్నిర్వచించడం గురించి బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జరుగుతుందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ కార్తీక్ మోహింద్ర అన్నారు. ది వన్ అండ్ ఓన్లీ' ఎన్ వోగ్ అనుభవాల వేదికగా ఎలా రూపుదిద్దుకుంటుందో చూడటం ఉత్సాహంగా ఉందని క్యూరేటర్ ఆశిష్ సోని అన్నారు. ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును రూపొందించడానికి తాము కట్టుబడి ఉన్నామని ఎఫ్డిసీఐ చైర్మన్, సునీల్ సేథి అన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి..

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల రామచంద్రపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బంగి వెంకటప్ప కుమారుడు వివాహనికి ముఖ్య అతిథిగా బుధవారం అనంతపురం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గుండరుపు శ్రీధర్ చౌదరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,.. వీరితో పాటు టీడీపి మండల ప్రధాన కార్యదర్శి మురళి.మండల టీడీపి నాయకులు జయప్రకాష్ గౌడ్ పుట్టా.నరేష్ బాట వెంకటేష్.బొమ్మయ్య.గొల్ల వెంకటేష్ , అంకె రమేష్. కమ్మూరు మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి, కూడేరు గంటముక్కల రమేష్. సంగప్ప, పాల్గొన్నారు...

## డిప్లమా డిగ్రీ పూర్తి చేసిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలో డిప్లమా లేదా డిగ్రీ లో మెకట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ సిస్టం ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలిపారు. 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు కల యువతీ యువకులు అర్హులని, వారికి ఏదైనా రంగంలో మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని తెలియజేశారు. అర్హులైన వారికి ఇంగ్లీష్ ప్రొఫిషియన్సీ టెస్ట్ టెక్నికల్ స్కిల్ అసెస్మెంట్ టెస్ట్ ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఆసక్తి కలిగిన వారికి నాలుగు నెలల పాటు జర్మన్ భాష పై శిక్షణ ఉంటుందని, శిక్షణ సమయంలో వారికి జర్మన్ భాష పై పట్టు రావడంతో పాటు, ఎ2 ఎగ్జామ్ పాస్ అయిన తరువాత, వారిని జర్మనీకి పంపించడం జరుగుతుందన్నారు.వారు జర్మనీకి వెళ్ళటానికి కావలసిన వీసా మరియు ఫ్లైట్ చార్జెస్ అన్నీ కూడా ప్రభుత్వం సహకారంతో అందించడం జరుగుతుందన్నారు. వారికి ఏదైనా రంగంలో మూడు సంవత్సరాలు అనుభవం ఉండాలని, జర్మన్ లాంగ్వేజ్ పై శిక్షణ తరగతులు విజయవాడ మరియు విశాఖపట్నంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. సెలెక్ట్ అయిన వారికి జర్మనీలో నెలకు రెండు లక్షల 50 వేల రూపాయల నుంచి మూడు లక్షల ఇరవై వేల వరకు జీతం ఉంటుంది అని తెలియజేశారు. అర్హత మరియు ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు అని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి బి హరికృష్ణ తెలియజేశారు. https://naipunyam.ap.gov.in/program-registration లేదా ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 9988853335, 8712655686.

## విద్యుదాఘాతంతో చిన్నారి మృతి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : విద్యుత్ ఘాతంతో ఓ చిన్నారి మృతి చెందిన ఘటన మండల పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని మురడి గ్రామానికి చెందిన తిప్పే స్వామి రూతమ్మ దంపతులకు ఐదుగురు సంతానం కాగా, అర్పిత(6) నాలుగో సంతానం. రోజు మాదిరిగానే అర్పిత తన ఇంటి బయట బహిర్గ భూమికి వెళ్లిన క్రమంలో ఒక్కసారిగా విద్యుత్తు వైర్లు బహిర్గ భూమి డోరుపై వాళ్ళడంతో ఒక్కసారిగా విద్యుత్ షాకుకు గురై చిన్నారి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న వయసులో మృతి చెందడంపై కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## గ్రామీణ రైతులు ఆధునిక యంత్ర పరికరాలు వినియోగించాలి



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆర్. అనంతపురం గ్రామంలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆఖరి సంవత్సరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం వ్యవసాయ పరికరాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సాగు నుండి పంట కోత వరకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనను ప్రదర్శించారు . వివిధ యంత్ర పరికరాల ఉపయోగాలు ,వాటి యొక్క పనితీరు ,అందుబాటులో ఉన్న సబ్సిడీలు వాటి ప్రయోజనం గురించి రైతులకు వారు వివరించారు. అనంతరం. రైతులు తమ సందేహాలను విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల , అసోసియేట్ డీన్ డాక్టర్ బి సరోజినీ దేవి మాట్లాడుతూ, గ్రామీణ రైతులు ఆధునిక యంత్ర పరికరాలు విరివిగా వినియోగించాలన్నారు. .విద్యార్థులు గ్రామ ప్రాంతాలలో తిరుగుతూ గ్రామీణ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో అవగాహన పెంపొందించి, నూతన వ్యవసాయ పరికరాలు వాడి వ్యవసాయ రంగంలో అధిక దిగుబడిని సాధించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం వ్యవసాయ యంత్ర పరికరాల గురించి కళాశాల యంత్ర పరికరాల విభాగం అధ్యాపకులు ఇంజనీర్ ఎన్. కిషోర్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ జి. మురళీకృష్ణ, డాక్టర్ బి.మంజుల మరియు కళాశాల అధ్యాపక బృందం శ్రీగిరి, విగ్నేష్, రమేష్, ఆశిష్ , కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం

### - పరిస్థితి అత్యంత విషమం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని బత్తలపల్లి మండలం డీ చెర్లోపల్లి గ్రామానికి చెందిన రైతు గుజ్జల మురళి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి అతని కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని శ్రావణి సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ దుకాణంలో ఒకటిన్నర కేజీల కలింగర విత్తనాలను కొనుగోలు చేసి కలింగర పంటను తన నాలుగున్నర ఎకరాల పొలంలో పంటను వేశాడు. సాధారణంగా 70 రోజులకు పంట చేతికి అందాల్సి ఉండగా, 110 రోజులు గడిచిన తరువాత పంటలో దిగుబడి అధికంగా వచ్చినప్పటికీ కలింగర కాయలు ఎలాంటి రంగు రాకపోవడం కాయ మొత్తం తెలుపు రంగులో ఉండడంతో కొనుగోలుదారులు ఎవరు ముందుకు రావడం లేదు. ఈ అంశానికి సంబంధించి కొనుగోలుదారులు వచ్చిన కాయలను చూసి తమను మోసం చేస్తావా అంటూ అతనిని తీవ్ర మానసిక ఇబ్బందికి గురి చేశారు. దీంతో ఫర్టిలైజర్స్ షాపు వద్ద అనేకసార్లు వారిని ప్రశ్నించిన వారు సమాధానం చెప్పకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఈ అంశానికి సంబంధించి పోలీసులు వ్యవసాయ అధికారులు ఇతర అధికారుల పేరుతో అతనిని తీవ్ర మానసిక క్షోభ కు గురి చేశారు. తాను మరింత అప్పులలో కూరుకు పతున్నానని తీవ్ర మనస్తాపం చెందిన అతను శ్రావణి ఫర్టిలైజర్స్ షాప్ వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో గమనించిన పోలీసులు అతని కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులు ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి వారి కుటుంబ సభ్యులు ఉజ్జల కృష్ణమూర్తి, గుజ్జల రాజగోపాల్ మీడియాతో మాట్లాడుతూ తాము అనేకసార్లు అధికారులకు విన్నవించిన కనీసం ఎవరు పట్టించుకోలేదంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. దీంతో తప్పని పరిస్థితుల్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వారు వెల్లడించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య సేవల కోసం బెంగళూరుకు తరలిస్తున్నామని వారు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చేయి చేయి కలుపుదాం.. సారా రక్కసిని పారదోలుదాం

### - నవోదయం కార్యక్రమంలో వక్తలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఒళ్ళు, ఇల్లు గుల్ల చేసి ప్రజా ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెట్టి, అమాయక ప్రజల కుటుంబాలు వీధుల పాలు చేసే ప్రభుత్వ నిషేధిత సారా రక్కసిని పారద్రోలడానికి అన్ని వర్గాల వారు తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రతిన పూణాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. నాటు సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషన్ ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ అధికారులు బుధవారం మండల పరిధిలోని రాళ్ల అనంతపురం తండా, ఏవి పల్లి తాండ, టిఎన్ పాలెం గ్రామంలో ప్రత్యేక కళాకారులతో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాస్యత, పేదరి కం, స్వల్ప పెట్టుబడి తో ఆర్థిక ఆదాయం పొందాలన్న ఆలోచ నతో ప్రభుత్వ నిషేధిత సారా తయారైంది చేపడుతున్నారని, ఆ శాస్త్రీయ రీతిలో ప్రమాదకర వస్తువు లతో తయారు చేసే నాటుసారా సేవించడం వలన చిరుప్రాయంలోనే ప్రాణాలు కోల్పోవడం, తీవ్ర అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుందన్నారు. తద్వారా కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. తయారీ కారణంగా కేసులు నమోదైన వారి కుటుంబాలు , వారి చిన్నారులు వీధిన పడాల్సి వస్తుంది అన్నారు. నాటు సారా తయారీ, సేవనం వలన సామాజిక విలువలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తు, సమాజానికి కలిగే చెడును, గుర్తించి సారా తయా రీ, సారా సేవనాన్ని వాడాలన్నారు, సారా సేవనాన్ని మాన్పించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. తయారీదారులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను చూపడం జరుగుతుందన్నారు. సారా తయారీ, విక్రయాలకు, తరలింపుకు పాల్పడే వారిని శిక్షించడానికి ప్రభుత్వం కఠిన శిక్షలు అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో పుట్ట పర్తి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నరసింహులు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, చాంద్ భాషా, ముదిగుబ్బ పోలీస్ ఏఎస్ఐ బాబు నాయక్, తెలుగుదేశం సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న కిడ్నీ వైఫల్యాలు..

### - 13న అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం

### - డా. బదరీనాథ్ రెడ్డి.వి, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ , ట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్, కిమ్స్ సవీర, అనంతపురం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఇటీవల కాలంలో అనేక మంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారు. దీర్ఘకాలంగా డయాలసిస్ చేయించుకుంటున్న వారికి మనం ఎంతో మందిని చూస్తున్నం. చివరి దశలో కిడ్నీ మార్పిడిలు చేయించుకుంటున్నారు. ఈ సంవత్సరం థీమ్ “మీ కిడ్నీలు బాగున్నాయా?” సమయానికి పరీక్ష చేయించుకోండి, ఆరోగ్యాన్ని కాపాడుకోండి! ముందుకు వెళ్తున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ కిడ్నీల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిలకు ప్రధాన ప్రమాద కారకాలుమధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, స్థూలకాయం, కుటుబంలో ఎవరికైన కిడ్నీ వ్యాధులు, అనుకోకుండా కిడ్నీ గాయాలు, ఇతర ప్రమాద కారకాలుగర్భం సమయంలో కలిగే కిడ్నీ సమస్యలు, ఆటోఇమ్యూన్ వ్యాధులు తక్కువ బరువుతో జన్మించండం, మూత్రనాళంలో ఇబ్బందులు, తరచుగా కిడ్నీలలో రాళ్లు, కిడ్నీ లేదా మూత్రనాళంలో జన్మనుంచే ఉన్న లోపాలు, పాము కాటు, పర్యావరణ మాలినాలు, నాటు మందులు, హెపటైటిస్ బి, సి, హెచ్ఐవి వంటి సంక్రమణల ఎతొలిదశలోనే గుర్తించడానికి మార్గాలుప్రమాదానికి లోనైన జనాబా కోసం తక్కువ ఖర్చుతో సులభంగా చేసే పరీక్షలు



రక్తపోటు పరీక్ష, శరీర బరువు, మూత్ర పరీక్ష: యూరిన్ ఆల్బ్యూమిన్ టు క్రియేటినిన్ రేషియో రక్త పరీక్షలు:ఏ) హెచ్ బి ఏ 1సి, ఎఫ్ బి ఎస్, , పిపిబిఎస్ (టైప్ 2 డయాబెటిస్‌ను గుర్తించడానికి) బి). సీరమ్ క్రియేటినిన్ ద్వారా కిడ్నీ పనితీరును అంచనా వేయడానికి) అడ్డంకులను అధిగమించేందుకు వ్యూహాలు, పాలసీ మేకర్స్, ఆరోగ్య కార్యక్రమాల్లో కిడ్నీ సంరక్షణను అనుసంధానం చేయడం, కిడ్నీ సంరక్షణ కోసం నిధులను సమకూర్చడం, అందరికీ సమానంగా స్క్రీనింగ్ అందుబాటులో ఉంచడం నాణ్యమైన చికిత్సను నిరంతరంగా అందించగలిగే విధంగా ప్రణాళికలు రూపొందించడం, నెఫ్రోలాజిస్ట్‌ల పాత్ర ఆరోగ్య సంరక్షణ రంగంలోని నిపుణులకు మెరుగైన శిక్షణ సికెడి స్క్రీనింగ్‌పై సరైన అవగాహన ప్రామాణిక చికిత్స మార్గదర్శకాల పాటించవలసిన విధానంశాస్త్రీయ వినూత్నతను స్వీకరించి, సికెడి చికిత్సకు ఆహార, ఔషధ విధానాలను అనుసరించడం చేస్తున్నారు.

## పేద విద్యార్థులను, యువతను మోసం చేసి...

# "యువత పోరు" చేపట్టడం హాస్యాస్పదం

### - టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మార్చి12న వైఎస్సార్‌సీపీ చేపట్టే "యువత పోరు" కార్యక్రమం పోస్టర్‌ను వైసీపీ దొంగల ముఠా అంతా కలిసి విడుదల చేసిందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంటు, వసతి దీవెన సకాలంలో చెల్లించని జగన్, ఇప్పుడు నిరసనకు పిలుపునివ్వడం హాస్యాస్పదమని, పేద విద్యార్థులు చదువు, ఉద్యోగాలు రాజశేఖర్ రెడ్డి పెట్టిన భిక్ష అని వాగుతున్న జోగి మాటలకు అర్ధం ప్రజలు బిక్షగాళ్లు అనేనా, ప్రజలను బిక్షగాళ్లతో పోలుస్తున్న వైసీపీ నేతలకు అసలు నాయకులుగా కొనసాగే అర్హత లేదన్నారు 2014 - 2019 టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ చేస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికి అది కూడా విడతల వారీగా ఇచ్చి, దాదాపు 7 లక్షల మంది పేద విద్యార్థులను మోసగించి ఇంకా సిగ్గులేకుండా మాట్లాడతారా అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.2,832 కోట్లు, వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు, పీజీ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ రూ.450 కోట్లు బకాయిల కుప్పపెట్టి, అందినకాడికి దోచుకుని, బెంగళూరు ప్యాలస్ లో కూర్చొని నీచరాజకీయాలు నడుపుతున్న వైసీపీ దొంగల ముఠా నాయకుడు జగన్ రెడ్డి తాను పెట్టిన బకాయిల గురించి, దోపిడీ గురించి సమాధానం చెప్పాలి. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసింది.

వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నది. బాబాయ్ ని చంపేసి దండ వేసినట్టే, తానే బకాయిలు పెట్టి తానే ధర్నాలు చేస్తున్న జగన్ రెడ్డిని చూసి ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. వైసిపి చర్చకి మేముసిద్ధం అని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానాన్ని సందర్శించిన హిమాలయ శివ సాయి బాబా



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు హిమాలయ శివ సాయి బాబా కాలవబుగ్గ ఆశ్రమం కర్నూల్ నుండి రావడంతో ఆయనకు ఆలయ ధర్మకర్త తలారి పరుశురాముడు, శకుంతలమ్మ దంపతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయం చుట్టూ ఉన్న ఉప ఆలయాలు దర్శించి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు, స్వామి పాదాభిషేకాలు కుంకుమార్చన సేవలో ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి పూజలు నిర్వహించి స్వామివారి స్వామివారి వస్త్రంతో శివ బాబా వారిని శాలవాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. అనంతరం శివ సాయి బాబా మాట్లాడుతూ ఈ దేవస్థానంలో ఆలయ ప్రాంగణంలో ఉన్న విగ్రహాలు కాశీ శివలింగం ఆంజనేయస్వామి పరశురామ స్వామి బల్లి వెండి బల్లి ఆవు దూడ విగ్రహాలు ఎంతో తేజస్వంతంగా ఉన్నాయని వాటి ఉపాలయాలు రాతితో నిర్మించి శ్రీకృష్ణదేవరాయలు నాటి శిల్పకళను గుర్తొస్తున్నాయని, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వార్ల విగ్రహాలు మహా అద్భుతమని బద్రీనాథ్ శ్రీరంగపట్నం రంగనాథ స్వామి వారి అంతటి తేజస్సుతో వెలిగిపోతున్నారని, ఎంతటి అపరూపమైనటువంటి సుందరమైన దేవస్థానం కసాపురం లో రావడం చుట్టూ ఉన్న అనంతపురం జిల్లా కర్నూలు జిల్లా ప్రజలందరూ ఎంతో అదృష్టవంతులని అన్నారు. ఇంతటి పవిత్రమైన దేవస్థానం నిర్మించి మూడు సంవత్సరాలుగా నిత్యాన్నదానం ప్రతిరోజు వందల సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించడం చూస్తుంటే కోట్లు విలువ చేసే స్థలం కోట్లతో నిర్మించిన రాతి దేవస్థానము నమ్మశక్యం కానిది సత్యం అని నిరూపించిన ఈ ఆదర్శ దంపతులు తలారి శకుంతలమ్మ పరశురాముడు. నిత్య చిరంజీవులుగా ఉంటారని ఉంటారని భవిష్యత్తులో ఈ దేవస్థానం మహా అద్భుతమైన పుణ్యక్షేత్రమై రెండవ తిరుమల తిరుపతి వలె వెలుగుతుందని ఈరోజు స్వామి అమ్మవార్లు దర్శించడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. విరాళాల రూపంలో పవిత్రమైన దైవ పుణ్య కార్యాల్లో భాగస్వాములై భక్తులందరూ స్వామి అమ్మవార్ల హృదయములో చిరస్థాయిగా స్థానం పొందాలని అన్నారు. పరశురాముడు మాట్లాడుతూ శివ సాయి బాబా ధన్యవాదాలు తెలియజేస్తూ 14-3-25 పౌర్ణమి శుక్రవారం శ్రీ మహాలక్ష్మి జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలో తో పాటు సౌభాగ్యవతలకు ప్రత్యేక శ్రీ లక్ష్మీ యంత్రంకు కుంకుమార్చన సేవ అనంతరం హోలీ వసంతోత్సవాలు అమ్మవారి ఆలయ ప్రాకారోత్సవం జరుగును కావున పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొనాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఓంశాంతి ప్రసాద్, సైకిల్ షాప్ రామకృష్ణ, మురళి, శివ, రత్న, మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం



**అసెంబ్లీలో ఎమ్మెల్యే దగ్గుపాటికి మంత్రి నారాయణ హామీ**

**పలు అంశాల పై సుదీర్ఘంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**డంపింగ్ యార్డులో మాజీ ఎమ్మెల్యే భారీగా అవినీతికి పాల్పడ్డారు**

**డమ్మీ మేయర్ ను అడ్డం పెట్టుకుని చేసిన అవినీతిపై విచారణ జరగాలి**

**అమరావతి, పట్టణాభివృద్ధికి నిధులు కేటాయించడంపై హర్షం**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఈ బడ్జెట్ లోనే అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన అసెంబ్లీలో పలు అంశాల మీద సుదీర్ఘంగా మాట్లాడారు. ముందుగా తుగ్లక్ చర్యలతో అధ్వాన్నంగా మారిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. తుగ్లక్ చెత్త పన్ను రద్దు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణాభివృద్ధికి 13వేల కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి మున్సిపాలిటి అభివృద్ధికి 5కోట్లు ఇవ్వడం వలన పట్టణాల్లో చాలా వరకు సమస్యలు తీరుతాయన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా మున్సిపాల్టీకి అందడం చాలా మంచి పరిణామం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 200 అన్న క్యాంటీన్లు ప్రారంభించారని.. మరో 200 క్యాంటీన్లు త్వరలోనే ప్రారంభించడం వలన ఎంతో మంది ఆకలి తీరుతుందన్నారు. అమరావతికి గతంలో ఎప్పుడు లేని విధంగా భారీగా నిధులు వచ్చాయని.. సుమారు 15వేలు కోట్ల నిధులు వచ్చాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనతేనన్నారు. గతంలో పట్టణ ప్రజలపై చాలా రూపాల్లో భారం మోపారన్నారు. చెత్త, మురుగు, మంటినీటిపై కూడా పన్నులు వేసి సుమారు 10వేల కోట్లు వసూళ్లు చేశారన్నారు. అమృత్-1, అమృత్-2, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ బ్యాంక్ ద్వారా నిధులు తీసుకొచ్చి.. దానిని పక్కదారి పట్టించారని విమర్శలు చేశారు. మరోవైపు అనంతపురం నగరంలో సమస్యల మీద కూడా దగ్గుపాటి ప్రస్తావించారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తాను మీ ఇంటికి-మీఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా కాలనీల్లోకి వెళ్తుంటే ఎక్కడ చూసినా డ్రైనేజీ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. దీనికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారానే పరిష్కారం లభిస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డీపీఆర్ కూడా సిద్ధం చేసినట్టు చెప్పారు. ఈ బడ్జెట్లోనే నిధులు కేటాయంచి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలో 3.20లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్యూరిఫై చేస్తామంటూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి డమ్మీ మేయర్ వసీంను అడ్డం పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. దీనిపై విచారణ జరిపి.. డబ్బు రికవరీ చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అడిగిన వాటిపై మంత్రి నారాయణ స్పందిస్తూ కచ్చితంగా ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ముస్లింలకు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి క్షమాపణ చెప్పాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాయచోటి లో జరిగిన గొడవలపై రాష్ట్ర అసెంబ్లీలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ముస్లింలపై అల్లరి మూకలు అనే వ్యాఖ్యలు చేయడం, ముస్లింలను అవమానించడమేనని, తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని ఇన్సాఫ్ నగర ప్రధాన కార్యదర్శి కాజా హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్థసారధి ప్రజల చేత ఆదోని శాసన సభ్యుడిగా ఎన్నుకోబడిన పార్థసారధి ముస్లిం, హిందూ , క్రైస్తవ మొదలగు వారు అందరూ కలిసి ఓటు వేస్తేనే గెలిచారని కూడా మర్చిపోయారా అని ప్రశ్నించారు . శాసన సభలో ముస్లింలకు అల్లరి మూకలు అని అనుచితంగా మాట్లాడడం ఆయన ఆలోచన దాష్టీకానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే కలుగజేసుకొని ఎమ్మెల్యే పార్థసారథి పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల పరిశుభ్రత -పంచాయితీ కార్యదర్శిల ప్రాథమిక బాధ్యత



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రసన్నాయపల్లి గ్రామ పంచాయతీ రాప్తాడు మండలం లో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ దగ్గర చెత్త సేకరణ మరియు వివిధ రకాల చెత్త విభజన గురించి పంచాయతీ కార్యదర్శులకి,క్లాప్ మిత్ర లకి, షెడ్ మిత్రలకి రిసోర్స్ పర్సన్స్ నుంచి ట్రైనింగ్ ఇచ్చారు. ప్రజలకి చెత్త వేరు చేయు విధానం గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వివిధ రకాల చెత్తను ఇంటి దగ్గర ఎలా విభజించాలి మరియు వేరు చేసిన చెత్తను క్లాప్ మిత్రలు ట్రై సైకిల్ లో విడివిడిగా సేకరించేలా అవగాహన కల్పించారు. ఈ ట్రైనింగ్ లో జిల్లా పంచాయితీ అధికారి టీ. నాగరాజ నాయుడు ,రాప్తాడు ఈఓఆర్డి, అనంతపురం డివిజన్ లో ఉన్న 80 మంది పంచాయతీ కార్యదర్శులు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్, రిసోర్స్ పర్సన్స్ ఆఫ్ డిపిఆర్సి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ధర్మవరపు రమేష్..




**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పోలేపల్లి పంచాయితీ పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు పరిటాల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను బుధవారం ధర్మవరపు రమేష్ మరియు గ్రామ ప్రజల మధ్యన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిటాల అభిమానులు, గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**కాకినాడలో జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ ని అనంతపురం జనసేన పార్టీ దర్శన దేవరకొండ జయమ్మ, శైలజ, మంజుల శరణ్య లు మర్యాదపూర్వకంగా కలిశారు.**

అనంతపురం విద్య మేజర్ న్యూస్



# ఖాతాదారుల సేవే లక్ష్యంగా ముందుకు

## - కెనరా బ్యాంక్ ఎ జిఎం లారెన్స్

చిలమత్తూరు, మేజర్ న్యూస్: ఖాతాదారుల సేవే లక్ష్యంగా ముందుకెళు తున్నామని కెనరా బ్యాంక్ ఎ జిఎం లారెన్స్ పేర్కొన్నారు. చిరమత్తూర్ కెనరా బ్యాంక్ 50 ఏళ్ల వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం చిలమత్తూరు సిండికేట్ బ్యాంక్ ఆవరణంలో ఖాతా దారుల సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక కెనరా బ్యాంకు లో 27 వేల మంది ఖాతాదారులు ఉన్నా రని.. వారికి అవసరమైన సేవలు అందిస్తూ 50 ఏళ్లుగా ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందుకెళ్తున్నామన్నారు.. బ్యాంకులో 6000 మందికి పైగా వ్యవసాయ రైతులు రుణాలు పొందాలని.. బంగారం, విద్య, పర్సనల్, వ్యాపార రుణాలు, పరిశ్రమలకు భారీగా అందిస్తు న్నామన్నారు. మహిళల ఖాతాల్లో ఐదు వేల రూపాయ లు ఏంజిల్ ఖాతాలో ప్రారంభిస్తే.. వారికి 3 లక్షల వరకు క్యాన్సర్ ట్రీట్మెంట్ కు.. బీమా సదుపాయం ఉంటుం దన్నారు. డిపాజిట్ మొత్తం పెరిగే కొద్దీ.. భీమా మొత్తం కూడా పెరగనుందన్నారు. ఇక 17 నుంచి 28 సంవత్సరాల్లోపు విద్యార్థులకు తక్కువ వడ్డీకే విద్యా రుణాన్ని అందజేస్తున్నామన్నారు. బ్యాంకు మేనేజర్ షేక్ షాజీద్ మాట్లా డుతూ 50 ఏళ్లు వసంతాలు జరుపు కుంటున్న కెనరా బ్యాంక్ ఖాతాదారు లకు మరింత చేరువై.. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులకు సకాలంలో పనులు చేస్తూ ముందుకె ళ్లడమే ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన ఏటీఎం భారతి మాట్లాడుతూ మహిళా సంఘాలు 600 వరకు ఉన్నా యని ఒక్క సంఘంలో 10 మందికి నుంచి సభ్యులు ఉన్నారని.. ప్రతి సంఘానికి మూడు లక్షల నుంచి 20 లక్షల వరకు రుణాన్ని స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందన్నారు. చిలమత్తూరు మహిళా సంఘాలే 40 కోట్ల వరకు లావాదేవీలు నిర్వహిస్తున్నారన్నరు.. ఈ కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఫీజు పోరుకు తరలిన నాయకులు



నల్ల చెరువు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన ఫీజు పోరు కార్యక్రమానికి వైయస్సార్సిపి కార్యక ర్తలు నాయకులు తరలి వెళ్లారు. కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి యందు గల దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కన్వీనర్ మాట్లాడు తూ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు.. కదిరి సమన్వయకర్త మక్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. కలెక్టర్కు వినతి పత్రం అందించడానికి వెళ్తున్నామని పేర్కొ న్నారు. సంక్షేమ పథకాల అమలు వైయస్సార్సీపీతోనే సాధ్యమని. రాబోవు రోజుల్లో రాజన్న పాలన మళ్లీ రాబో తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో వైఎస్ఆర్సిపి నాయకులు.ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడిగేదెవరు.. అడ్డొచ్చేదెవరు పట్టుకొనేది ఎవరు?



పరిగి మేజర్ న్యూస్: పెనుగొండ నియోజకవర్గంలో పరిగి రోద్దం మండలాల నుంచి యదేచ్ఛగా అధికారుల కంట పడకుండా చీకటి వ్యాపారం జోరుగా సాగుతోంది. అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావర ణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అటవీని రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అధికారుల అలసత్వం దళారులకు వరంగా మారింది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లలో తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పరిగి మండలంలో రాత్రి సమయంలో ఇటుక బట్టీలకు తరలించి రాత్రికి రాత్రే వ్యాపారం మాట్లాడుకుని అక్రమంగా సంపాదించుకోవడం గత కొన్ని సంవత్సరాల నుంచి మొద లుపెట్టారు. పరిగి మండలంలో చెట్లను నరికి హిందూపురం తరలిస్తున్న అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 22, 23వ తేదీల్లో ఏఐటీయూసీ జిల్లాస్థాయి కార్యశాలలు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
ఈనెల 22,23వ తేదీన అనంతపురం నగరంలో నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు (కార్యాశాలలు) జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్ ల,ముఖ్య నాయకుల సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీ కృష్ణుడు అధ్యక్షతన వహించారు.సమావేశం ను ఉద్దేశించి ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికులను ఏఐటియుసి నాయకులను సైదాంతికంగా, అభ్యుదయంగా, రాజకీ యంగా మానసికంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఈ శిక్షణ తరగతులు దోహద పడతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ కూడా ఈనెల 22, 23వ తేదీల్లో అనంతపురం శివారులో ఉన్నటువంటి కృష్ణ గార్డెన్లో నిర్వహిస్తున్నా మని, కార్మికులందరూ జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలని కార్మికులకు . ఈ రెండు రోజులు పాటు జరిగే కార్యశాలలు కు రాష్ట్ర నాయకత్వం,మేధావి వర్గం హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, జిల్లా ఆఫీస్ బేరర్లు జి చిరంజీవి,సి.రాజు,నాగవేణి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్, మున్సిపల్ యూనియన్ జిల్లా కౌన్సిల్ మెంబర్స్ నాగేంద్రబాబు,శివకృష్ణ, తిరుమలయ్య,ఎర్రప్ప, హమాలీ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాషా,నారాయణ,రాము,లారీ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్,నాయకులు సైఫుల్ల,ఆటో డ్రైవర్ జిల్లా కోశాధికారి కృష్ణ నాయక్, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నాయకులు ఎస్ఎం.బాషా, ఆటో యూనియన్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఏఐటియుసి, ఆటో యూనియన్ నుంచి నుంచి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గా పనిచేస్తున్న మల్లికార్జున ను బహిష్కరిస్తూ ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు రాజారెడ్డి తెలిపారు. భవనిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు రాష్ట్ర నాయకత్వానికి తన రాజీనామాను సమర్పించడం జరిగింది. రాష్ట్ర నాయకత్వం సూచనలు మేరకు రాజీనామాన్ని కూడా జరిగిన సమావేశంలో ఆమోదించినట్లు ఆయన తెలిపారు.

# ఈ ఆసుపత్రికి ఏమైంది?

- నిత్యం వైద్యుల ఘర్షణ బుధవారం మరో వివాదం
- తాను వీధిలో నుంచి తప్పుకుంటానంటూ ఉన్నతాధికారి హెచ్చరిక
- రాజీనామా పత్రాన్ని ఉన్నతాధికారికి సమర్పణ




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఏమైంది అనేది ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశమైన అంశం. సోమవారం జరిగిన సమావేశంలో ఇద్దరు వైద్య ఉన్నతాధికారులు ఘర్షణ పడిన సంఘటన మరువకముందే బుధవారం మరో వివాదం చోటుచేసుకుంది. ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన ఓ ఉన్నతాధికారిని ఒక విభాగపు ఉన్నత వైద్యాధికారి ఇష్టానుసారంగా మాట్లాడి వాగ్ వివాదానికి తెర లేపారు. దీంతో ఆ ఉన్నతాధికారి తాను తన విధుల నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చెందిన ఉన్నతాధికారికి తన రాజీనామా పత్రాన్ని అందించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులు అనుసరిస్తున్న వ్యవహారంతో నిత్యం ఘర్షణలు వాగ్వివాదాలు విధుల పట్ల తీవ్ర అలసత్వం వంటి సంఘటనలు నిత్య కృత్యంగా మారాయి. వారిలో మార్పు రాక రోగుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఇటీవల చోటు చేసుకుంటున్నా అనేక కారణాలతో ఆసుపత్రి వ్యవహారాన్ని దిగజార్చి వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. గత కొద్ది కాలంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అంశానికి సంబంధించి ప్రజలలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. విధుల పట్ల అలసత్వం వహిస్తూ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వారి ఆరోగ్య పరిస్థితులను గాలికొదలేసిన వైద్యులు కేవలం తమ స్వార్థం కోసం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. కట్టడి చేయాల్సిన ఉన్నతాధికారి జోద్యం చూస్తున్నారు అంటూ బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# అరటి రైతులను దళారుల నుండి కాపాడండి

## - డిఆర్ఓ కు జిల్లా రైతు సంఘం నాయకులు విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా అరటి రైతులను దళారుల నుండి కాపడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోలను కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆరటీ రైతుల పరిస్థితులు చాలా అధ్వాన్నంగాఉందిని ఒక్కోరైతు ఎకరా, రెండు ఎకరములు స్వంత పొలంతో పాటు ప్రక్కన ఉన్న మూడు,నాల్గు ఎకరములు కౌలుతీసుకోని ఆరుగాలం శ్రమించి కష్టపడి భూములకు జెసిబి లతో మట్టిని తోలి పశువులు ఎరువులుతో దుక్కి దున్ని ప్రైవేట్ షాపులునుంచి అధిక ధరలకు డ్రిప్పు పరికరాలు తీసుకొని వేసవికాలంలోనే అరటి మొక్కలు నాటుకొని లక్షలాది రూపాయలు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డికి అప్పులు తీసుకొని పంటల సాగు చేసి గిట్టుబాటుఅయే ధరకోసము ఎదురుచూస్తుంటే అరటి కోనుగోలుచేసే కంపెనీలతో దళారులు కుమ్మక్కైధరలు అమాంతంగా తగ్గించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత15 రోజుల క్రింద టన్ను అరటి ధర రూ.27లు వుంటే ప్రస్తుతం ధర రూ. 14 వేలుకు ధర పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో నష్టాలపాలౌతున్నారని కన్నీటి గాథ అంతా ఇంతా కాదన్నారు. రైతులు ఎవరికి చెప్పుకోవాలో తేలియని దుఖ్ఖానికి గురౌతున్నారని అరటి తోట రైతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి దళారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి మల్లికార్జున డిమాండు చేశారు. దళారుల బెడద లేకుండ చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని అరటితోట రైతు నుండి ప్రభుత్వమే టన్నుకు రూ. 27 వేలకు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, జిల్లా కౌలు సంఘం అధ్యక్షులు వీటీ రామాంజనేయులు రైతు సంఘం నాయకులు గోపాలు పాల్గొన్నారు.

# అగలి మండలానికి కొత్తగా 2500 ఇండ్లు మంజూరు



అగళి మేజర్ న్యూస్: అగళి మండలానికి కొత్తగా ఎన్టీఆర్ గృహాల కింద 2500 ఇండ్లు మంజూరైనట్లు అగళి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. అదేవిధంగా 2016- 17 నుండి 2023 -24 వరకు, పిఎంఏవై 2016- 17 నుండి 20 21 -2022 వరకు గృహ నిర్మాణం ఇండ్లు మంజూరైన వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు లబ్ధిదారులందరికీ యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఎస్సీ బీసీలకు 50,000 ఎస్టీలకు 75 వేల రూపాయలు నిధులు అదనంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో హౌసింగ్ సిబ్బంది ఆయా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి మార్కింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.కావున మండలంలోని లబ్ధిదారులు త్వరగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకొని లబ్ధి పొందాలని కన్వీనర్ కుమారస్వామి తెలిపారు.

# వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి శమంతకమణి,మాజీ ఎమ్మెల్యే యామినిబాల



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ దుర్గాంజనేయ స్వామి కొండపై నిర్వహించిన బడదాసరి దేవమ్మ, బడదాసరి కుళ్లాయప్ప అల్లుడు భార్గవ్ వెడ్స్ లావణ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి,మాజీ ఎమ్మెల్యే యామిని బాల, బలపనూరు అశోక్ పాల్గొన్నారు.అనంతరం శింగనమలలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన వాల్మీకీ బాబు వెడ్స్ లక్ష్మీ మునేశ్వరి వివాహ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతన వధూవరులను వారు అశీర్వదించారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన మహిళా అధ్యక్షురాలు రేవతి



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మహిళా అధ్యక్షురాలు రేవతి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి వైయస్సార్ కుటుంబంలో మహిళా అధ్యక్షురాలుగా చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి మహిళలు పాల్గొన్నారు.

# పరీక్షలో ఒత్తిడిని అధిగమించాలి...

## మానసిక వైద్య నిపుణుడు గరుగు బాలాజీ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యాసామాగ్రి పంపిణీ పదవ తరగతి పరీక్షల్లో ఒత్తిడి చేయించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానసిక వైద్య నిపుణుడు గరుగు. బాలాజీ ,మండల విద్యాధికారి వాణి దేవి ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర రమేష్ పాల్గొని మాట్లాడారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ధైర్యంగా ఎదుర్కొనవలెనని పరీక్షల కాలంలో సమయాన్ని వృధా చేయకుండా వారు నిర్ణీత కాల పట్టికను వేసుకొని చదువుని అభ్యసించాలని ఎటువంటి ఒత్తిడికి లోను కాకూడదని ఇతరులతో పోల్చుకోకూడదని పరీక్షల్లో ప్రతి ఒక్కరు ఒత్తిడికి గురి కాకుండా ఉదయాన్నే యోగా , కొద్దిపాటి వ్యాయామాలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడి మెదడు చురుగ్గా పనిచేస్తుందని తెలిపారు . విద్యార్థులు పరీక్షా కాలంలో ఎలా వ్యవహరించాలి ఆహార పదార్థాల స్వీకరించాలో తెలపడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా విద్యాసామగ్రి పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి .ప్రసిల్లా, క్లస్టర్ చైర్ పర్సన్ లక్ష్మీ శిరీష ప్రధాన ఉపాధ్యాయులు ఎం. సిరాజుద్దీన్ పాఠశాల ఉపాధ్యాయులు పిఎస్ ప్రసాద్, బి .సునీత,కళ్యాణి ,చంద్రకళ ,రామచంద్ర వీరభద్ర, ఎస్. ఓబుళపతి ఆదినారాయణ ,నగేష్, పిడి మోహన్, పరసప్ప తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయండి

## వైఎస్ఆర్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో చేపట్టిన యువత పోరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం వైఎస్ఆర్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు.జిల్లా పరిషత్ కార్యాలయ సమీపంలోని వైయస్సార్ విగ్రహానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాలర్పించారు. అనంతరం వైయస్సార్సీపి శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో, నిరుద్యోగ భృతి ఇవ్వడంలోను వైఫల్యం చెందిందని తెలిపారు.రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసి హామీల నెరవేర్చకుండా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గత ఐదేండ్లలో ఫీజు రీయంబర్స్ మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్యాలెండర్ ప్రకటించి నెరవేర్చిన ఘనత కేవలం జగనన్నకు మాత్రమే దక్కుతుందని తెలిపారు.వైసిపి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర సచివాలయాల్లో 1,25,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగనన్న మాత్రమే అన్నారు.విద్యార్థులకు, నిరుద్యోగ, యువతీ యువకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# ఈ క్రాప్ రైతులకు ఎంతో మేలు..

## - ఏ పంట కైనా భూమి సారాన్ని బట్టి ఎరువులు వాడాలి - కలెక్టర్ టీఎస్ చేతన్



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో, మెట్ట భూములలో రైతులు మునగ పంట వేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రైతులకు పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బుక్కపట్నం మండలం, కొత్తచెరువు మండలంలో ఈ క్రాప్ నమోదు రభి సీజన్లో సూపర్ చెక్ కార్యక్రమం అమలపై రైతులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఏ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. బుక్కపట్నం మండలం సిద్ధ రామాపురం పూజారికేసప్ప, అనే రైతు గొట్టప్ప బావి ద్వారా వేరుశనగ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, అనంతరం మహిళ కౌలు రైతు షేక్ బి బి జాన్ వేరుశనగ పంటలను పరిశీలించిన, వెంకటేష్, కొత్తచెరువు మండలం కే లోచేర్ల పి సరోజిని, వరి పంటల పొలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ఆయా ప్రాంతాల రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి పంటకు పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వల్ల భూగర్భ జిల్లాలో పొదుపు చేయడమే కాక ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చును రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, తక్కువ విద్యుత్తు, తక్కువ నీటితో వరికి బదులుగా అపరాలు, మొక్కజొన్న, చిరుధాన్యాలు, కూరగాయల సాగుతూ మంచి దిగుబడులు పొందవచ్చు, ఏ పంట కైనా భూమి సారాను బట్టి ఎరువులు వాడాలి విచన్న రహితంగా ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు రైతులకు తెలపాలని అధికారులు నాదేశించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి, ఏ పంట వేయాలి, ఏ రకం వేయాలి, ఏ పంట వేయకూడదు అనేది రైతులకు చెప్పాలి. వరితో పాటు అదే స్థాయిలో ఆదాయం వచ్చే మార్గాలను రైతులకు చూపించాలి. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో, మెట్ట భూములలో రైతులు మునగ పంట వేయాలి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరుకు నువ్వా? నేనా?

## - పోటీ పడి తరలివెల్లిన వైఎస్సార్సీపీ శ్రేణులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ర్యాలీ , ధర్నాకు రాయదుర్గం నుండి వైఎస్సార్సీపీ శ్రేణులు నువ్వా? నేనా? అనేలా పోటీపడి తరలివెళ్లారు. అంతకు మునుపు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణం , ఆయా మండల కేంద్రాల్లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి వైఎస్సార్ అమర్ రహే అంటూ వైఎస్సార్ సీపీ నాయకులు నినాదాలు చేశారు. అయితే వైఎస్సార్సీపీ శ్రేణులు రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా బయలు దేరినా పార్టీ, పార్టీ జెండా మాత్రం ఒక్కటే అని రుజువు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను మాత్రమే చూస్తున్నామని చెప్పకనే చెప్పారు. వర్గాలు రెండయినా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నువ్వా? నేనా ? అన్నట్టు బయలుదేరి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన పార్టీ కార్యవర్గం నాయకులు కార్యక్రమానికి బయలుదేరగా , మాజీ ఎమ్మెల్యే కాపు వర్గం అని ముద్ర వేసిన మరోవర్గం నాయకులు సైతం పోటీ పడి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య తదితర నాయకులతో కలిసి కార్యక్రమం విజయంతం చేయడం లో మేము సైతం అంటూ తమదైన శైలిని చాటుకున్నారు.



